ప్రజాశక్తి
శుక్రవారం 7 మార్చి 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

'చలో విజయవాడ'కు హాజరైన ఆశా వర్కర్లు, కార్యక్రమంలో అభివాదం చేస్తున్న నేతలు

ఆశాల పోరుబాట

వార్త మెయిన్‌లో

సెంటినీ లిక్కర్ ఫ్యాక్టరీ

పైప్‌లైన్ పనులు అడ్డగింత

పొలాల మీదుగా వేయడానికి వీల్లేదని రైతుల ఆందోళన

ప్రజాశక్తి - వీరులపాడు : ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల గండేపల్లి, వీరులపాడు మండలం నందలూరు గ్రామాల రైతులు గురువారం సెంటినీ ఫ్యాక్టరీ అక్రమ పైప్‌లైన్ నిర్మాణ పనులను అడ్డుకున్నారు. నందలూరు శివారులో వైరా, కట్టలేరు సమీపంలో సెంటినీ ఫ్యాక్టరీ యాజమాన్యం అక్రమంగా ఏర్పాటు చేస్తున్న పైపులైను పనులను తక్షణం నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆయా గ్రామాల రైతులు, గ్రామ ప్రజలు పొక్లయినర్‌ను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ మున్నేరు వద్ద పైపులైన్ ఏర్పాటుకు అనుమతులు తీసుకొని కట్టలేరు వద్ద ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు. 2023లో కలెక్టర్ నుండి తాము అనుమతులు తీసుకున్నామని చెబుతున్న కంపెనీ యాజమాన్యం వారు పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గండేపల్లి గ్రామ శివారులోని సెంటినీ లిక్కర్ ఫ్యాక్టరీకి నందలూరు నుండి నీటిని తరలించడం ఏమిటని ప్రశ్నించారు. రైతులు, రైతు కమిటీలు, భూ యజమానులతో చర్చించకుండా ఇష్టానుసారంగా పైపులైను ఏర్పాటు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కొంతమంది రైతులను పోలీసులు స్టేషన్‌కు పిలిపించి ఇబ్బందులు గురిచేస్తున్నారని చెప్పారు. పైప్‌లైన్ ఏర్పాటు వల్ల సమీప గ్రామాలైన నందలూరు, తాటిగుమ్మి, బోడవాడ, జమ్మవరం గ్రామాలకు తాగునీటికి, నందలూరు, గండేపల్లి గ్రామాల పరిధిలోని పంట పొలాలకు సాగు నీటికి కూడా ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. అధికారులు సర్వే చేసి ప్రభుత్వ భూమి కొంతమేర ఉందని, ఎక్కువగా రైతుల భూమి ఉందని తేల్చారు. నందిగామ రూరల్ సిఐ చవాన్, కంచికచర్ల, వీరులపాడు ఎస్‌ఐలు అనిల్, రాజు, వీరులపాడు డిప్యూటీ తహశీల్దారు నాగరాజు, ఆర్ఐ సంధ్య తదితరులు రైతుల సమస్యపై కంపెనీ ప్రతినిధులతో చర్చించారు. పైపులైన్ ఏర్పాటు చేస్తున్న ప్రాంతంలో రైతుల భూమి ఉన్నందున తక్షణమే పనులు నిలుపుదల చేయాలని కంపెనీ ప్రతినిధులకు సూచించారు. దీంతో వివాదం సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో రైతులు చంద్రా వెంకటేశ్వరావు, బెల్లంకొండ కోటేశ్వరరావు, బెల్లంకొండ రోశమ్మ, బెల్లంకొండ రాజేంద్రప్రసాద్, రేపూడి రాము, నాగార్జున, ఏలూరు వేణు, ఏలూరు సాంబశివరావు పాల్గొన్నారు.

నందలూరు గ్రామ రైతులతో చర్చిస్తున్న సిఐ చవాన్

అధికారుల అండతోనే పైప్‌లైన్ ఏర్పాటు
బెల్లంకొండ రోషమ్మ, నందలూరు

అధికారుల అండతోనే మా గ్రామ సమీపం నుండి సెంటినీ లిక్కర్ కంపెనీకి నీటిని తరలించేందుకు పైప్‌లైన్ ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నారు. ఈ పైప్‌లైన్‌ను అడ్డుకుంటున్నామన్న కక్షతో పోలీసులు మమ్ములను బెదిరిస్తున్నారు. ఈ పైప్‌లైన్ ఏర్పాటు చేస్తే మా గ్రామానికి తాగునీరు అందే పరిస్థితి ఉండదు.

నెల రోజుల నుండి అడ్డుకుంటూనే ఉన్నాం
రేపూడి రాము, నందలూరు

గత నెల రోజుల నుండి మా గ్రామ సమీపం నుండి సెంటినీ లిక్కర్ ఫ్యాక్టరీకి తాగునీటిని తరలించే ప్రయత్నాలను అడ్డుకుంటూనే ఉన్నాం. మా గ్రామానికి అన్యాయం చేయాలని ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకునేది లేదు.

విచారణకు హాజరైన మాజీ ఎంపి గోరంట్ల

ప్రజాశక్తి - విజయవాడ : వైసిపి నేత, మాజీ ఎంపి గోరంట్ల మాధవ్ విజయవాడ పోలీసుల విచారణకు హాజరయ్యారు. అత్యాచార బాధితుల పేర్లు బహిర్గతం చేసిన కేసులో ఆయన విచారణకు వచ్చారు. రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ ఫిర్యాదు మేరకు గోరంట్ల మాధవ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా బాధితుల వివరాలు వెల్లడించారంటూ గతేడాది నవంబరు 2వ తేదీన చేసిన ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గురువారం విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసుస్టేషన్లో పోలీసులు ఆయనను విచారించారు.

జెఎన్ఎన్‌యుఆర్ఎం గృహాలను పరిశీలించి స్థానికులతో మాట్లాడుతున్న బాబూరావు తదితరులు

జి ప్లస్ 3 గృహాలను పేదలకు కేటాయించాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు
- సింగ్‌నగర్ ప్రాంతంలో జి ప్లస్ త్రీ గృహాల పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : పేదల కోసం నిర్మించిన పదివేల ఇళ్లను ఆరేళ్లుగా కేటాయించకుండా పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు విమర్శించారు. దీంతో వందలాది కోట్ల రూపాయల ప్రజాధనం వధా అవుతోందన్నారు. మరోపక్క పేదలు అద్దెలు కట్టలేక కష్టాలు పడుతున్నారని అన్నారు. విజయవాడ అజిత్‌సింగ్‌నగర్‌లోని జవహర్లాల్ నెహ్రూ (జెఎన్ఎన్‌యుఆర్ఎం) పథకం కింద నిర్మించిన వందలాది ఇళ్ల సముదాయాలను బాబురావు, పలువురు సిపిఎం నేతలు గురువారం పరిశీలించారు. ఆ ప్రాంతంలో అద్దెలు కట్టలేక అవస్థలు పడుతున్న పేదలతో మాట్లాడారు. ఏడేళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను పేదలకు కేటాయించకుండా వధాగా పడి శిథిలావస్థకు చేరుకుంటున్న జి ప్లస్ త్రీ ఇళ్లను నేతలు పరిశీలించారు. దెబ్బతినిపోయి దుర్గంధంతో ఉన్న ఇళ్లను సందర్శించారు. మందు బాటిళ్లు, వ్యర్థ పదార్థాలతో నిండిపోయి ప్రజారోగ్యానికి ప్రమాదంగా మారుతున్న తీరును గమనించారు. నెలకు రూ.3 వేల నుండి రూ.5 వేలకుపైగా అద్దెలు చెల్లించలేక నానా అవస్థలు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏడేళ్ల క్రితం రూ.70 వేలు చెల్లించినా ఇప్పటికీ జక్కంపూడిలో నిర్మాణమై ఉన్న టిడ్కో ఇళ్లను కేటాయించలేదని, కానీ బ్యాంకులు మాత్రం వడ్డీతో సహా బకాయిలు బలవంతంగా వసూలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్మించిన ఇళ్లను ఇంకా తమకు కేటాయించకపోవడంపై అద్దెదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గంజాయి, బ్లేడ్ బ్యాచులు, అసాంఘిక శక్తులకు ఈ ఇళ్లు నిలయాలుగా మారాయని, రక్షణ కొరవడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ

(మిగతా 2లో)

రంజాన్ వేళలు

7-3-2025 శుక్రవారం
ఇఫ్తార్ (సాయంత్రం) : 6.21
8-03-2025 శనివారం
సహర్ (ఉదయం) : 5.03

కార్యక్రమంలో జ్ఞాపికలు అందిస్తున్న నిర్వాహకులు

వార్త మెయిన్‌లో

మహిళాభ్యున్నతి ద్వారానే అభివృద్ధి సాధ్యం

కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు

జి ప్లస్ 3 గృహాలను పేదలకు కేటాయించాలి

ఇళ్లను పేదలకు కేటాయించాలని కోరుతూ స్థానికులతో కలిసి సిపిఎం నేతలు నిరసన తెలిపారు. ఈ పర్యటన, నిరసనల్లో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణరావు, నాయకులు కె.దుర్గారావు, సిహెచ్. శ్రీనివాస్, నిజాముద్దీన్, టి.శ్రీనివాస్, పున్నారావు, నాగార్జున పాల్గొన్నారు.

CHANGE OF SURNAME

I, MUSUGU KIRAN KUMAR of my Son **MUSUKU KIRAN STANLY** (Old Name) residence of D.No.1-1/7-32A, Ismail Street, Kummaripalem Centre, Vidhyadharapuram, Vijayawada, NTR District, Andhra Pradesh-520012. Hence i have changed my Son Name From MUSUKU KIRAN STANLY (Old name) to MUSUGU KIRAN STANLEY (New Name). Hereafter my Son Name From MUSUKU KIRAN STANLEY (Old name) to **MUSUGU KIRAN STANLEY** (New Name).

CHANGE OF SURNAME

I, **PURUSHOTTAPATNAM SHAIK ABDUL VAHAB S/o. PURUSHOTTAPATNAM SHAIK MOULALI (old name)** HNo.3-16, Beside Greenfields, Tadigadapa, Penamaluru Mandalam, Krishna Dist, ANDHRA PRADESH-521137. My Name has been changed to **PURUSHOTHAPATNAM SHAIK ABDUL VAHAB S/o. PURUSHOTTAPATNAM SHAIK MOULALI (New name)**. Hereafter my name is known as **PURUSHOTHAPATNAM SHAIK ABDUL VAHAB S/o. PURUSHOTTAPATNAM SHAIK MOULALI.**

బహిరంగ ప్రకటన

నా క్లయింటు మరియు నేను, కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, గోసాల గ్రామ డోర్ నెం.3-16రు కాపురస్తుడు పకీర్ సాహెబ్ గారి కుమారుడు షేక్ అల్లా నబి (సెల్ నెం. 9885823232) అనువారు నాకు ఇచ్చిన సమాచారం మేరకు యావన్మందికి తెలియ చేయునది ఏమనగా–

నా క్లయింట్ తెలియచేయునది ఏమనగా కృష్ణాజిల్లా, అవనిగడ్డ గ్రామ డోర్ నెం.5-336రు కాపురస్తులు అందే వెంకటేశ్వర్లు గారి కుమారుడు అందే సాంబశివరావు గారికి విక్రయ దస్తావేజు నెం. 11045/2024గా రిజిష్టరు కాబడిన క్రయ దస్తావేజు రీత్యా వారికి సంక్రమించిన ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని క్రయం పొందుటకు నిశ్చయించుకొని విక్రయ ఖరారుపడి, విక్రయ బయానా అగ్రిమెంటు వ్రాసుకొని యున్నారు. సదరు స్థిరాస్థిని గురించి ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు గానీ, క్లయిములు గానీ, కోర్టు కేసులు గాని, ప్రోనోటు బాకీలు గాని మొదలగునవి ఏమైనా వున్న యెడల అట్టి వారు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 రోజులలోగా ఈ క్రింద తెలియ చేసిన నా అడ్రస్సుకు తగిన వ్రాత పూర్వక ఆధారములతో తెలియ పర్చవలెను. గడువు తేదీ దాటిన తదుపరి షెడ్యూలు దాఖలా స్థిరాస్థిపై ఎటువంటి లావాదేవీలు గాని, అభ్యంతరములు గానీ లేవు అని భావించి నా క్లయింటు విక్రయ దస్తావేజు వ్రాయించుకొని రిజిష్టరు పొందగలరు. గడువు తేదీ దాటిన తదుపరి వచ్చు ఎట్టి అభ్యంతరములు గాని, క్లయిములు గాని నా క్లయింటును బైండ్ చేయ జాలవు అని తెలియచేయటమైనది.

షెడ్యూలు :- కృష్ణాజిల్లా, ఉయ్యూరు సబ్ రిజిస్ట్రారు వారి ఇలాకా, ఉయ్యూరు మండలం, పెద ఓగిరాల గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన పెద ఓగిరాల గ్రామ రీ సర్వే నెం. 305/2రు ప్రస్తుత యల్. పి. నెం. 125లో య. 0-66ట్లు భూమికి హద్దులు

తూర్పు : గుంటక కృష్ణ చైతన్య రెడ్డి వగైరాల భూమి

దక్షిణం : శ్రీ సాయి వర్దిని ప్రమోటర్స్ భూమి

పడమర : గుంటక విజయభాస్కరరెడ్డి గారి భూమి

ఉత్తరం : భీమవరపు ప్రసాదరెడ్డి గారి భూమి

యీ హద్దుల మధ్య య. 0-66ట్లు లేక హె. 0.2670ర్లు శేరీ పల్లం భూమి.

ఉయ్యూరు
ది.06-03-2025

ఇట్లు
సదర్ల ప్రసాదరావు, న్యాయవాది
డోర్ నెం. 7 - 318, ఫ్లోరా స్కూలు దగ్గర
ఉయ్యూరు 521 165, కృష్ణాజిల్లా.
సెల్ నెం. 94401 83379

బహిరంగ ప్రకటన

నా క్లయింటు మరియు నేను, కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, గోసాల గ్రామ డోర్ నెం. 3 - 16రు కాపురస్తుడు పకీర్ సాహెబ్ గారి కుమారుడు షేక్ అల్లా నబి (సెల్ నెం. 9885823232) అనువారు నాకు ఇచ్చిన సమాచారం మేరకు యావన్మందికి తెలియ చేయునది ఏమనగా–

నా క్లయింట్ తెలియచేయునది ఏమనగా కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, యనమలకుదురు గ్రామ డోర్ నెం.11-490రు కాపురస్తులు చేబ్రోలు కోటేశ్వరరావు గారి చేబ్రోలు రామారావు గారికి విక్రయ దస్తావేజు నెం. 11046/2024గా రిజిష్టరు కాబడిన క్రయ దస్తావేజు రీత్యా వారికి సంక్రమించిన ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని క్రయం పొందుటకు నిశ్చయించుకొని విక్రయ ఖరారుపడి, విక్రయ బయానా అగ్రిమెంటు వ్రాసుకొని యున్నారు.

సదరు స్థిరాస్థిని గురించి ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు గానీ, క్లయిములు గానీ, కోర్టు కేసులు గాని, ప్రోనోటు బాకీలు గాని మొదలగునవి ఏమైనా వున్న యెడల అట్టి వారు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 రోజులలోగా ఈ క్రింద తెలియ చేసిన నా అడ్రస్సుకు తగిన వ్రాత పూర్వక ఆధారములతో తెలియ పర్చవలెను. గడువు తేదీ దాటిన తదుపరి షెడ్యూలు దాఖలా స్థిరాస్థిపై ఎటువంటి లావాదేవీలు గాని, అభ్యంతరములు గానీ లేవు అని భావించి నా క్లయింటు విక్రయ దస్తావేజు వ్రాయించుకొని రిజిష్టరు పొందగలరు. గడువు తేదీ దాటిన తదుపరి వచ్చు ఎట్టి అభ్యంతరములు గాని, క్లయిములు గాని నా క్లయింటును బైండ్ చేయ జాలవు అని తెలియచేయటమైనది.

షెడ్యూలు :- కృష్ణాజిల్లా, ఉయ్యూరు సబ్ రిజిస్ట్రారు వారి ఇలాకా, ఉయ్యూరు మండలం, పెద ఓగిరాల గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన పెద ఓగిరాల గ్రామ రీ సర్వే నెం. 303/5బిరు ప్రస్తుత యల్.పి.నెం. 256లో య.0-40.60ట్లు భూమికి హద్దులు

తూర్పు : బొమ్ము లక్ష్మారెడ్డి గారి భూమి

దక్షిణం : బొమ్ము రాధాకృష్ణారెడ్డి గారి భూమి

పడమర :గుంటక చంద్రశేఖరరెడ్డి గారి భూమి

ఉత్తరం : గుంటక చంద్రశేఖరరెడ్డి గారి భూమి

యీ హద్దుల మధ్య య. 0-40ట్లు లేక హె. 0.162ర్లు శేరీ పల్లం భూమి.

ఉయ్యూరు
ది.06-03-2025

ఇట్లు
సదర్ల ప్రసాదరావు, న్యాయవాది
డోర్ నెం. 7 - 318, ఫ్లోరా స్కూలు దగ్గర
ఉయ్యూరు 521 165, కృష్ణాజిల్లా.
సెల్ నెం. 94401 83379

గ్రామపంచాయతీ కార్యాలయం, కోలవెన్ను

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. /2025 **తేది : 05-03-2025**

కృష్ణాజిల్లా, కంకిపాడు మండలం, కోలవెన్ను గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు గాను వ్యక్తుల సేవలు అవసరమైయున్నందున కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు రోజువారీ వేతనం ద్వారా పనులు చేయుటకు ది. 12-3-2025న ఉదయం 10-00 గం.ల నుండి 12-00 గం.ల వరకు టెండర్లు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని టెండర్లు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 02-00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఆసక్తి గలవారు ఈ దిగువ తెలిపిన పోస్టులకు టెండర్లు దాఖలు చేసుకొనగలరు.

షెడ్యూలు

వ.నెం.	పనివివరం	ధరావత్తు
1.	మెయిన్ విలేజి నందు పి.డబ్ల్యు.ఎస్. స్కీమ్ నిర్వహణ కం ఎలక్ట్రీషియన్ పనికి	రూ.1000/-
2.	దళితవాడ నందు పి.డబ్ల్యు.ఎస్. స్కీం నిర్వహణ	రూ.1000/-
3.	మాదాసువారిపాలెం నందు పిడబ్ల్యు.ఎస్.స్కీం నిర్వహణ	రూ.1000/-
4.	క్రిస్టియన్‌పేట నందు పి.డబ్ల్యు.ఎస్. స్కీమ్ నిర్వహణ కం ఎలక్ట్రీషియన్ పనికి	రూ.1000/-
5.	పి.డబ్ల్యు.ఎస్ పైపులైనుల ఫిట్టర్ పనికి	రూ.1000/-
6.	స్వీపరు పనికి (మొత్తం 14 గురు) ఒక్కొక్కరికి	రూ.1000/-
7.	మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వహణ పనికి	రూ.1000/-
8.	ట్రాక్టర్ డ్రైవర్ పనికి (ట్రాక్టర్+ట్రక్ లైసెన్సు కలవారు మాత్రమే)	రూ.1000/-

గమనిక :-
1) గతంలో పనిచేసిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతములు ఇవ్వబడును.
3) టెండరు షరతులు మరియు ఇతర వివరములు గ్రామపంచాయతీ పనివేళల యందు తెలుసుకొన వచ్చును.
4) టెండర్లను స్వీకరించుటకు, నిరాకరించుటకు, ఏ కారణం చేతనైనను టెండర్లు రద్దు చేయుటకు పంచాయతీ కార్యదర్శి వారికి అధికారము కలదు.
5) వ్యక్తిగత టెండర్లు మాత్రమే స్వీకరించబడును. ఏజెన్సీ ద్వారా స్వీకరించబడవు.

(సం॥) చోరగుడి సురేష్‌కుమార్
సర్పంచ్
గ్రామపంచాయితీ కోలవెన్ను,
కంకిపాడు మండలం, కృష్ణాజిల్లా

(సం॥) ××××××××
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయితీ కోలవెన్ను,
కంకిపాడు మండలం, కృష్ణాజిల్లా

మహారాజశ్రీ నూజివీడు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఎస్.ఓ.పి.నెం. 7/2023

బిట్వీన్ :
1. పానెం కమలమ్మ
2. పానెం సౌజన్య
3. పానెం శ్రీ హారిక
4. పానెం శ్రీ హర్ష

(3వ, 4వ పిటీషనర్స్ మైనర్లు అయినందున గార్డియన్ తల్లి పానెం సౌజన్య) ...**పిటీషనర్స్**

మరియు

నిల్ ....**రెస్పాండెంట్స్**

యిందుమూలముగా యావన్మంది ప్రజానికానికి తెలియచేయునది ఏమనగా

పై పిటీషనర్‌లోని 1వ పిటీషనర్‌కు కుమారుడును 2వ పిటీషనర్‌కు భర్త గారును 3వ,4వ పిటీషనర్స్‌కు తండ్రిగారు అయిన పానెం సుబ్బారావు గారు ది. 4-5-2020వ తేదీన ఇంటెస్టేట్‌గా మరణించియున్నారు. సదరు పానెం సుబ్బారావు గారు మరణించినందున ఆయన వారసులకు అపోలో ఫార్మాసిస్ లిమిటెడ్, జూబ్లీహిల్స్ హైదరాబాద్ వారి నుండి రావలసిన రూ. 12,02,000/- లను పిటీషనర్స్ తీసుకొనుటకు గాను, వారు సక్సెషన్ సర్టిఫికెట్ కోర్టు ద్వారా పొంది తద్వారా పై తెలిపిన సొమ్మును పొందుటకు గాను పై నెంబరు సక్సెషన్ పిటీషన్ దాఖలు చేసికొనియున్నారు. సదరు పై తెలిపిన పిటీషనర్ సదరు మరణించిన పానెం సుబ్బారావు గారి యొక్క వారసులుగా శ్రీ కోర్టు వారి వద్ద నుండి సక్సెషన్ సర్టిఫికెట్ పొందుటలో ఎవరికైననూ ఏ విధమైన అభ్యంతరములు వున్న యెడల **ది. 20-03-2025 తేదీన ఉదయం 10:30 ని॥లకు** పై తెలిపిన శ్రీ కోర్టు వారి ఎదుట ప్రత్యక్ష్యంగా గాని, మీ న్యాయవాది ద్వారా గాని హజరయ్యి మీ ఆక్షేపణలు తెలియచేసుకొనగలరు. లేనిచో పై తెల్పిన పిటీషనర్స్ సదరు మరణించిన పానెం సుబ్బారావు గారి వారసులుగా భావించి కోర్టు వారు తగు ఉత్తర్వులు జారీ చేయగలరని తెలియచేయడమైనది.

సయ్యద్ ఫరూక్
నూజివీడు పిటీషనర్స్ తరపు న్యాయవాది
ది. 06-03-2025 నూజివీడు

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఇ.పి.నం.51/2018

ఓ.ఎస్.నం.264/2015

మెస్సర్స్ కపిల్ చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్, అద్దంకి బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ అసిస్టెంట్ మేనేజర్

... డిక్రీహోల్డర్

మరియు

కఠారి శ్రీనివాసరావు మరియు ఇతరులు

... జె.డి.ఆర్.లు

నోటీసు

టు

1) సయ్యద్ అబ్దుల్ రజాక్, తండ్రి ఎస్.ఏ. రహిమాన్, ట్రాలీమేన్, సౌత్ సెంట్రల్ రైల్వే, పి.ఎఫ్.నం.09882108, డోరు నం. 405(పి), రైల్వే క్వార్టర్స్, వించ్‌పేట్, విజయవాడ సిటీ, ఎన్.టి.ఆర్.జిల్లా.

2) కోయింబేడు సుందరరాజ్, తండ్రి సుబ్రహ్మణ్యం, గ్యాంగ్‌మన్, సౌత్ సెంట్రల్ రైల్వే, పి.ఎఫ్.నం.09893167, డోరు నెం. 621-4, రైల్వే క్వార్టర్స్, విజయవాడ సిటీ, ఎన్.టి.ఆర్. జిల్లా.

పై నంబరు ఇ.పి.లో శ్రీయుత కోర్టు వారు మీకు ఆర్డర్ 21 రూల్ 48 సి.పి.సి. ప్రకారం డిక్రీ హోల్డరు తన డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు శాలరీ అటాచ్‌మెంట్ కోరుచూ దాఖలు చేసిన పై నంబరు కేసులో ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున, ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసులు జారీచేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏవైనా అభ్యంతరములు వున్నయెడల, 12.03.2025వ తేదీన ఉ.10.30 గం॥లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారాగానీ హాజరై, మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియడల, మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

॥శ్రీయుత కోర్టువారి అనుమతితో॥

అద్దంకి, తేది :03.03.2025

పంచాగ్నుల ఉదయభాస్కర్
అడ్వకేట్,
అద్దంకి, బాపట్ల జిల్లా
మొబైల్ నం. 9948097198

IN THE COURT OF THE HON□BLE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISON) AT VIJAYAWADA

E.P. No. 53/2020 in O.S. No. 819/2014

Between :
Naraharisetty Krishnakanth .... DHR
and
Allaparthi Nageswara Rao ... JDR

JDR : Allaprthi Nageswara Rao, S/o Raja Rao, R/oD.No. 47-10-7, Behind Gunadala Post Office, Near ESI Hospital, Gunadala, Vijayawada.

పై నెంబరు ఇ.పి.ని డిహెచ్‌ఆర్ Under Order-21, Rule-34 of CPC ప్రకారం జెడిఆర్ పైన ఇ.పి. షెడ్యూల్ దాఖలా ఆస్తిని డిహెచ్‌ఆర్ పేరున రెగ్యులర్ రిజిష్టర్డ్ సేల్ డీడ్‌ని వ్రాయించి ఇప్పించమని మరియూ ఇతర పరిహారాలు కోరుతూ దాఖలు చేయగా, అందుపై ఇ.పి.లో జెడిఆర్‌కు U/Or-21, R.34 of CPC ప్రకారం నోటీసుల నిమిత్తం శ్రీ కోర్టువారు ది. 19-3-2025నకు వాయిదాగా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం 10-30 గం.లకు జెడిఆర్ స్వయంగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఆక్షేపనలు వున్న తెలుపుకోవలెను. లేనియెడల పరోక్షమున తీర్మానించ బడును.

(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం)

వాయిదా : 19-3-2025 చిత్తగించవలెను.

చందు నాగరాజు,
డిహెచ్‌ఆర్ తరపు అడ్వకేట్, విజయవాడ.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISON) AT ELURU

I.A. No. 300/2021 in O.S. No. 240/2013

Between :
D.sujatha (died) & others
.... Petitioners / Plaintiffs
AND
D.Balamma (died) & others

To,
Narsapurapu Sirisha, D/o Sivaram Babu, R/o Plot No. TF4, Radhakrishna Residency, Opp. Autonagar Gate, Auto Nagar, Vijayawada, NTR District.
.... Respondent No.9

పై నెంబరు నెంబరు దావాలో ఐ.ఎ. 300/2021 పిటీషన్‌లో రెస్పాండెంట్ నెం.9 అయిన మీకు పై కోర్టువారి నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపించినను తీసుకొనకుండా కావాలనే కాలయాపన చేయుచున్నారు. యిట్టి స్థితిలో పై నెంబరు ఐ.ఏ. 300/2021 ఇన్ ఓ.యస్.240/2013 పిటీషన్‌దావా ది. 18-3-2025 వ తేదీనకు మీ యొక్క అప్పీరెన్స్ కొరకు వాయిదా అయివ్వుది. కావున మీరు ప్రత్యక్షంగా గానీ, లేక అడ్వకేటుగారి ద్వారా గానీ పై తెలిపిన కోర్టు యందు ఉదయం 10-30 గం.లకు హాజరు కాగలరు. లేనిచో మీకు పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం)

వాయిదా : 18-3-2025

ఇట్లు
ఐ.సుబ్రహ్మణ్యేశ్వరరావు,
అడ్వకేట్, విజయవాడ.
సెల్ : 9291530307

ఏలూరు
ది.6-3-2025

గ్రామపంచాయతీ కార్యాలయం, జక్కంపూడి

విజయవాడ రూరల్ మండలం, ఎన్‌టిఆర్‌జిల్లా.

ఆర్.ఓ.సి.నెం.03/2025 **టెండరు ప్రకటన** **తేది : ది.06.03.2025**

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలం, జక్కంపూడి గ్రామ పంచాయితీ పరిధిలో ఈ దిగువ షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు రేటు కాంట్రాక్టు పద్ధతి పై ది.01.04.2025 నుండి ది.31.03.2026 వరకు అనగా ఒక సంవత్సరము కాలము పనిచేయుటకు వ్యక్తుల సేవల నిమిత్తం సీల్డు టెండర్లు ఆహ్వానించటమైనది. ఆసక్తి గల వ్యక్తులు నుండి ది.13.03.2025 వ తేది ఉదయం 10.00 ల నుండి 11-00 గం.ల లోపు గ్రామ పంచాయితీ కార్యదర్శి గారిచే గానీ వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు స్వీకరించబడి అదే రోజున సాయంత్రం గం. 3.00 లకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరవబడును. టెండరు దాఖలు చేయువారు ముందుగా దరఖాస్తు చేసుకొని ఈ కార్యాలయము నందు టెండర్ షెడ్యూలు పొంది, నిర్ణీత ధరావతు సొమ్ము చెల్లించి, రశీదును టెండర్ షెడ్యూలుకు జతపరచి టెండరు దాఖలు చేయవలెను. టెండరు షరతులు మరియు ఇతర వివరములు గ్రామ పంచాయితీ కార్యాలయ పని వేళలయందు పొందవచ్చును. ఏ విధమైన ముందస్తు నోటిసు లేకుండానే టెండర్లు వాయిదా వేయుటకు లేదా రద్దు పరచుటకు దిగువ సంతకందారు అధికారము కలిగియున్నారు.

వ.నెం.	పని వివరము	కావాల్సిన వారు	డిపాజిట్
1	పారిశుద్ధ్య పనులు నిర్వహించుటకు కాంట్రాక్ట్ లేబరు	9	ఒక్కొక్కరికి రూ.500 /-లు చొప్పున
2	నీటి సరఫరా పనులు నిర్వహించుటకు కాంట్రాక్ట్ లేబరు	1	ఒక్కొక్కరికి రూ.500 /-లు చొప్పున
3	వీధి దీపముల రిపేర్లు నిర్వహణకు కాంట్రాక్ట్ లేబరు	1	ఒక్కొక్కరికి రూ.500 /-లు చొప్పున
4	కాంట్రాక్ట్ లేబరు ఆటో / ట్రాక్టర్ డ్రైవరు	1	ఒక్కొక్కరికి రూ.500 /-లు చొప్పున
5	కాంట్రాక్ట్ లేబరు ఆఫీసు బాయ్/కంప్యూటరు ఆపరేటర్	1	ఒక్కొక్కరికి రూ.500 /-లు చొప్పున
6	ఆఫీసు స్వీపరు కాంట్రాక్ట్ లేబరు	1	ఒక్కొక్కరికి రూ.500 /-లు చొప్పున
7	ఆఫీసు స్వీపరు (పార్ట్ టైమ్) కాంట్రాక్ట్ లేబరు	1	ఒక్కొక్కరికి రూ.500 /-లు చొప్పున
8	2025-26 సం॥ ప్రజారోగ్య సామాగ్రి, నీటి సరఫరా విడి భాగములు, వీధి దీపముల & ఎలక్ట్రికల్ విడి భాగముల సామాగ్రి మరియు ఆఫీసు స్టేషనరీ సరఫరా చేయుట		రూ.5000 /-లు

గమనిక:- 1) గతంలో పనిచేసిన వారికి మరియు స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును
2) గ్రామ పంచాయతీ ఆర్థిక నిల్వను బట్టి చెల్లింపులు చేయబడును

పి.విజయశ్రీనివాస్
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, జక్కంపూడి

గ్రామపంచాయతీ కార్యాలయం, కె.తాడేపల్లి

విజయవాడ రూరల్ మండలం, ఎన్‌టిఆర్‌జిల్లా.

ఆర్.ఓ.సి.నెం.6/2025 **టెండరు ప్రకటన** **తేది : ది.04.03.2025**

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలం, కే తాడేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో ఈ దిగువ షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు రేటు కాంట్రాక్టు పద్ధతి పై ది.01.04.2025 నుండి ది.31.03.2026 వరకు అనగా ఒక సంవత్సరము కాలము పనిచేయుటకు వ్యక్తుల సేవల నిమిత్తం సీల్డు టెండర్లు ఆహ్వానించటమైనది. ఆసక్తి గల వ్యక్తులు నుండి ది.13.03.2025 వ తేది మధ్యాహ్నం గం.2.00 ల లోపు గ్రామ పంచాయితీ కార్యదర్శి గారిచే గానీ వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు స్వీకరించబడి అదే రోజున మధ్యాహ్నం గం. 2.00 లకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరవబడును. టెండరు దాఖలు చేయువారు ముందుగా దరఖాస్తు చేసుకొని ఈ కార్యాలయము నందు టెండర్ షెడ్యూలు పొంది, నిర్ణీత ధరావతు సొమ్ము చెల్లించి, రశీదును టెండర్ షెడ్యూలుకు జతపరచి టెండరు దాఖలు చేయవలెను. టెండరు షరతులు మరియు ఇతర వివరములు గ్రామ పంచాయితీ కార్యాలయ పని వేళలయందు పొందవచ్చును. ఏ విధమైన ముందస్తు నోటిసు లేకుండానే టెండర్లు వాయిదా వేయుటకు లేదా రద్దు పరచుటకు దిగువ సంతకందారు అధికారము కలిగియున్నారు.

షెడ్యూలు

కే తాడేపల్లి గ్రామపంచాయతి పరిధిలో 2025-26 వ సంవత్సరమునకు అనగా ది.01.04.2025 నుండి ది.31.03.2026 వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెల్పిన పనులకు వ్యక్తుల సేవల నిమిత్తం

వ.నెం.	పని వివరము	వ్యక్తుల సంఖ్య	ధరావత్తు మొత్తము
1	స్వీపర్లు	08 మంది వ్యక్తులు	రూ.500/-
2	ఎలక్ట్రిషియన్	02 మంది వ్యక్తులు	రూ.500/-
3	ట్రాక్టరు డ్రైవర్లు	01 గురు వ్యక్తులు	రూ.500/-
4	కంప్యూటర్ ఆపరేటర్	01 గురు వ్యక్తులు	రూ.500/-
5	నీటి సరఫరా సిబ్బంది మొత్తము	03 గురు వ్యక్తులు	రూ.500/-
	మొత్తము	**15 మంది**	

గమనిక :- గతములో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ట్రాక్టర్ డ్రైవర్లకు T & T లైసెన్స్ కలిగి ఉండవలెను.గ్రామ పంచాయితీ నిధుల లభ్యతను బట్టి జీత భత్యములు ఇవ్వబడును. టెండర్లను స్వీకరించుటకు, నిరాకరించుటకు, ఏ కారణం చేతనైనను టెండరు రద్దు చేయుటకు పంచాయితీ కార్యదర్శి వారికి అధికారము కలదు. వ్యక్తిగత టెండర్లు మాత్రమే స్వీకరించబడును. ఏజెన్సీ ద్వారా స్వీకరించబడవు.

సం/- వి.గోపాలరావు
సర్పంచ్
గ్రామపంచాయతీ, కె.తాడేపల్లి

సం/- జె.దుర్గాప్రసాద్
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, కె.తాడేపల్లి.

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీ4 సర్వే : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : పేదరిక నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్‌షిప్ (పీ4) సర్వేకు రూపకల్పన చేసిందని ఈ నెల 8 నుంచి 18వ తేదీ వరకు జరిగే సర్వేను వేగవంతం చేసి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక మందిరంలో ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులకు పీ4 సర్వేపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని పలు సూచనలు చేశారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా ఈ సర్వే జరుగుతుందని, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు తమ పరిధిలోని సచివాలయ సిబ్బందికి సర్వేపై పూర్తిస్థాయిలో శిక్షణనిచ్చి అవగాహన కల్పించాలన్నారు. దీనికోసం సంబంధిత అధికారులందరూ సర్వే మాన్యువల్ క్షుణ్ణంగా చదివి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పేదరికాన్ని నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాయుతంగా చేపడుతున్న ఈ కార్యక్రమ ఉద్దేశాన్ని నెరవేర్చేందుకు శాయశక్తుల కృషి చేయాలన్నారు. అట్టడుగున ఉన్న పేద కుటుంబాలకు మద్దతుగా నిలిచేలా ప్రోత్సహించడం పీ4 విధానం లక్ష్యమని వివరిస్తూ.. పేదల అవసరాలను గుర్తించి వారి సమగ్రాభివద్ధికి అవసరమైన ప్రాజెక్టుల రూపకల్పనకు ఈ సర్వే దోహదం చేస్తుందని, సర్వేలో ఖచ్చితమైన డేటాను సేకరించాలని సూచించారు. ఈ సమావేశంలో సీపీవో గణేష్ కష్ణ, జెడ్పి డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా సమన్వయకర్త కే రవికాంత్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారుల ఉపాధిని దెబ్బతీయడం అన్యాయం : సిపిఎం

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం కార్పొరేషన్ పరిదిలో గత పదిరోజులుగా ఆక్రమణల తొలగింపు పేరుతో కార్పొరేషన్ అధికారులు నగరంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న వాటిని తొలగించడంతో చిరు వ్యాపారులు వారి ఉపాధిని కోల్పోయి రోడ్డున పడ్డారని కాబట్టి వారికి జీవనోపాధి నిమిత్తం ప్రత్యామ్నయం చూపించాలని సిపిఎం మచిలీపట్నం నగర కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం, పార్టీ నగర కమిటీ తరపున గురువారం విడుదల చేసిన ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ బతుకుతెరువు కోసం గత ఎన్నో ఏళ్ల నుండి చిన్న, చిన్నా బడ్డీలు ఏర్పాటు చేసుకొని, జీవనం సాగిస్తున్న వారికి ఎటువంటి ప్రత్యామ్నయం చూపించకుండా కార్పొర్షన్ అధికారులు తొలగించడం అన్యాయం అన్నారు. మచిలీపట్నంలో తమ బతుకు తెరువు కోసం రెక్కల కష్టంతో ప్రధాన రహదారులు, ఖాళీ ప్రదేశాలలో అనేక సంవత్సరాల నుండి మున్సిపల్ కార్పొరేషన్ నకు లైసెన్స్ నిమిత్తం పన్ను చెల్లిస్తూ, తమ రెక్కల కష్టంతో చిరు వ్యాపారాలు చేసుకునే అనేక వందల కుటుంబాల వారి జీవన స్థితిని దెబ్బతీసే విధంగా వారికి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, పాలకులు, స్థానిక మంత్రి ఆదేశాలతో మునిసిపల్ అధికారులు దుర్మార్గంగా రోడ్డుపాలు చేసిన విధానాన్ని సిపిఎం మచిలీపట్నం నగర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రకటన విడుదల చేసిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రాజేష్, పార్టీ నగర కమిటీ సభ్యులు సిహెచ్. జయ రావు, టి. చంద్రపాల్, ఎండి.యోనాస్, పార్టీ సీనియర్ నాయకులు కొడాలి శర్మ లు ఉన్నారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : మంత్రి

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : అల్లా చూపించిన మార్గం ప్రపంచానికి మార్గదర్శకమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని ఇనుకుదురుపేట, గాడిఖానా, బర్మా ఈ ఇమామ్ జైనుల్ అబ్దీన్‌లో జరిగిన రంజాన్ రేషన్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, జనసేన ఇంచార్జ్ బండి రామకృష్ణ , రాష్ట్ర బీసీ నాయకులు కొనకళ్ల జగన్నాథరావు తో కలిసి పాల్గొన్నారు. గత 15 సంవత్సరాలుగా బాబుల్ ఐఎల్ఎం వెల్ఫేర్ ట్రస్టు ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గతంలో పేదల కోసం రంజాన్ తోఫా, మక్కా మదీనా యాత్రకు ఆర్థిక సాయం అందించామని, నేడు వాటిని పునరుద్దరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

నిత్యావసరాలు అందిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం నియోజక వర్గంలోని దర్గాల ఆధునికీకరణకు కూడా నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.

నూతన ఔషధాలతో వ్యాధుల నిర్మూలన

- ఎపిపి అధ్యక్షులు ప్రొఫెసర్ రాజీవ్ దహియ

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించిన దృశ్యం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ప్రపంచవ్యాప్తంగా సంక్రమించే కొత్త వ్యాధులకు ఆధునిక టెక్నాలజీని వినియోగించి ప్రభావవంతమైన ఔషధాలను రూపొందించాల్సిన అవసరం ఉందని ఎపిపి అధ్యక్షులు ప్రొఫెసర్ రాజీవ్ దహియ అన్నారు. స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ కళాశాలలో అసోసియేషన్ ఆఫ్ ఫార్మసీ ప్రొఫెషనల్స్ వారి అనుసంధానంగా అంతర్జాతీయ సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ రాజీవ్ దహియా ప్రెసిడెంట్ ఏపీపీ మరియు గౌరవ అతిథి డాక్టర్ సి.వి సురేష్, వైస్ ప్రెసిడెంట్ ఏపీపీ విచ్చేశారు. ఈ సదస్సుకు కన్వీనర్ గా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మణరావు, రిసోర్స్ పర్సన్ గా ప్రొఫెసర్ కే ఎన్ వి రావు ప్రిన్సిపాల్, నలంద ఫార్మసీ కళాశాల వ్యవహరించారు. రిసోర్స్ పర్సన్ కే ఎన్ వి రావు. సదస్సు ముఖ్యాంశంపై మాట్లాడారు. పెద్దల చేతుల మీదగా అబ్స్ట్రాక్స్ రూపొందించిన సోవినీర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అసోసియేషన్ ఆఫ్ ఫార్మసీ ప్రొఫెషనల్ వారు అధ్యాపకులు మరియు విద్యార్థులకు ఉత్తమ అధ్యాపకుడు, ఉత్తమ విద్యార్థి మరియు ఉత్తమ పరిశోధకులు అవార్డులను అందించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రంతో పాటు మెమెంటో బహుకరించి ప్రోత్సహించారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ తో పాటు సదస్సు కోఆర్డినేటర్ డాక్టర్ పి రవిశ, అధ్యాపకులు డాక్టర్ టి ప్రశాంతి, డాక్టర్ టి బాలకష్ణ, బి సత్యశ్రీ, టి శ్రావణి, వి యల్ వినోద్ కుమార్, డాక్టర్ ఏ సాయిధాత్రి. డాక్టర్ వి రజినీ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్, విజయవాడ

(A.P.STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION, VIJAYAWADA)

F.A.I.A.No: 812/2024 in F.A.No. 452/2024

వారి మధ్య (Between):

ది మహీంద్రా అండ్ మహీంద్రా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, డోర్ నెం.4-1-1, గాయత్రి ప్లాజా, 1వ అంతస్తు, హరిహర మహల్ ప్రక్కన, కోరిటెపాడు, గుంటూరు.

...పిటిషనరు/అప్పీలుదారు/ఆపోసిట్ పార్టీ

మరియు:

కోటి వెంకయ్య, S/O రాఘవులు, హిందూ, వయస్సు 50 సంవత్సరములు, వ్యాపారం, డోర్ నెం. 101, ఉదయపువ్వు అపార్ట్‌మెంట్, రెడ్డి కాలేజీ రోడ్, ఏ.టీ అగ్రహారం, గుంటూరు.

...రేస్పాండెంట్/రేస్పాండెంట్/కంప్లైనంట్

నోటీసు (NOTICE)

పై ఉదహరించిన F.A.I.A.No:812/2024 in F.A.No. 452/2024 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్, విజయవాడ నందు పెండింగుగా యున్నది. సదరు F.A. లో I.A. దాఖలు చేసి యున్నారు. F.A.I.A.No:812/2024 లో తమకు నోటీసు పంపియున్నారు. కాని సదరు నోటీసు "మీరు స్వీకరించబడలేదు" అను ఎండార్స్మెంట్‌తో తిరిగి వచ్చినది కాని మీరు కేసు దాఖలు చేసినప్పుడు మీరు పొందుపరిచిన అడ్రస్ అదే కావడం వలన మీరు ఉద్దేశపూర్వకంగానే స్వీకరించలేదు అని భావించడమైనది.

కావున ఈ నోటీసుని ప్రజాశక్తి పేపరు పై పబ్లికేషన్ ద్వారా ఈ నోటీసును ఇవ్వమని కమిషన్‌ని కోరడం జరిగింది సదరు కమిషన్ దానిని అమోదించి ఉత్తర్వులు జారి చేసి యున్నారు.

అందువలన F.A.I.A.No812/2024 in F.A.No. 452/2024 ను తేది.10-03-2025 న మీ యొక్క హాజరు కోసం వాయిదా వేసి యున్నారు. కావున **తేది.10-03-2025** దిన మీరు కానీ మీ యొక్క న్యాయవాది ద్వారా కాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, విజయవాడ ఎదుట **10:30A.M** నిఃకు హాజరయి తమరి యొక్క వాదనలు వినిపించుకోగలరు. అట్లు కాని పక్షంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్, విజయవాడ (A.P.STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION, VIJAYAWADA) వారు మీ యొక్క గైర్హాజరీలో నిర్ణయం తీసుకోబడుతుంది అని తెలియపరచుచున్నాము.

సం/- వి.బ్రహ్మాజీ

పిటిషనర్లు/అప్పెల్లంట్ల న్యాయవాది. విజయవాడ.

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISON) AT AVANIGADDA

O.S. No. 203/2019

Between :

Bhogadhi Bhaktha Saradhi .... వాది

And

Talasila Chandra Sekhar Rao....... ప్రతివాది

పై నెంబరు గల దావాలో ప్రతివాది అయిన తలశిల చంద్రశేఖర్‌రావు తండ్రి : సోమయ్య, నివాసం: నాగాయలంక గ్రామం,నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా అనే మీకు సమన్లు నిమిత్తం ది. 7-3-2025న పై కోర్టులో వాయిదా అయివున్నది. కావున మీరు సదరు ప్రతివాది ఏమైనా ఆక్షేపణలున్న యెడల వాయిదారోజు ఉదయం 10-30 ం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీ అభ్యంతరాలు స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ తెలియజేయగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించ బడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 7-3-2025

ఇట్లు

బాసు నాంచారయ్య నాయుడు,

అడ్వకేట్, అవనిగడ్డ.

సెల్ : 9908409302,

9652529302

నేత్ర వైద్యశాల సందర్శన

ప్రజాశక్తి-ఉయ్యూరు : రోటరీ నేత్రవైద్యశాలను రోటరీ ఇంటర్నేషనల్ పాస్ట్ ప్రెసిడెంట్ అమెరికాకు చెందిన మార్క్‌మెలోని ఆయన సతీమణి గేమ్ లోని క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ భరత్పాండ్య తో కలసి సందర్శించారు. రోటరీ సర్వీస్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వానప్రస్త వృద్ధాశ్రమం, నేత్ర, దంత వైద్యశాల వివరాలను జిల్లా పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ ఎస్ సంపత్ కుమార్ వివరించారు. క్లబ్ చేపట్టిన సేవాకార్యక్రమాలను అధ్యక్షుడు సుబ్రమణ్యం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలియచేశారు. క్లబ్ సేవాకార్యక్రమాలను మార్క్ మెలోని అభినందించారు. పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ శ్యామ్ మొవ్వ, సయ్యద్ అనీస్, చంద్రమోహన్, పులి శ్రీనివాసరావు, ప్రసాదరెడ్డి, అమీర్ మీర్జా, కోటిరెడ్డి పాల్గొన్నారు.

రోటరీ నేత్ర వైద్యశాలను సందర్శించిన మార్క్ మెలోని, గేమ్లోని దంపతులు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గూడూరు : విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారిపై గూడూరు మండలం చిట్టి గూడూరు దగ్గర గురు వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. విజయవాడ నుంచి వస్తున్న ఆర్టిసి బస్సును వెనక నుంచి టాటా మ్యాజిక్ వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో మ్యాజిక్ డ్రైవర్ బొల్లా మోహన్‌రావు మృతిచెందగా ప్యాసింజర్లకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను బందరు సర్వజన ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గూడూరు పోలీసులు తెలిపారు.

నుజ్జయిన వాహనం

మృతుడు మోహన్ రావు (ఫైల్)

బొల్లా మృతి పార్టీకి తీరని లోటు : ఎమ్మెల్యే కాగిత

ఆకుమర్రు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లా మోహన్ రావు చిట్టి గూడూరు దగ్గర జరిగిన యాక్సిడెంట్ లో మతి పట్ల , పెడన శాసనసభ్యులు కాగిత కష్ణ ప్రసాద్ సంతాపం తెలిపారు. మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో ఉన్న మతదేహాన్ని గూడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గోపి నాగబాబు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎన్ ఏ బేగ్, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు కుక్కల సత్యనారాయణ,కాట్రేడ్డి నాగ మురళి, గంజాల కష్ణ మోహన్, రాజేష్ పార్టీ నాయకులు సందర్శించి నివాళులర్పించారు.

ఉరేసుకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : గుర్తుతెలియని వ్యక్తి ఉరి వేసుకుని మృతి చెందిన ఘటన గురువారం తోట్లవల్లూరు మండలంలో జరిగింది. ఎస్సై అవినాష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కళ్ళం వారిపాలెం లంక పొలాలలో టేకు చెట్టుకు గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం వేలాడుతూ ఉండడం రైతులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. వారుసంఘటన స్థలానికి చేరుకుని మతదేహాన్ని కిందకు దించారు. మృతుడి శరీరంపై అనేక పేర్లతో పచ్చబొట్లు ఉన్నాయని తెలిపారు. మృతుని వివరాలు తెలియలేదని, చుట్టుపక్కల గ్రామాల్లో సమాచారాన్ని సేకరిస్తున్నామని తెలిపారు. మతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిధిలోని ఉల్లిపాలెం గ్రామ శివారు గల అంబటి బ్రాహ్మణయ్య వారధిపై నుంచి గురువారం సాయంత్రం గుర్తుతెలియని ఒక వ్యక్తి దూకి ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నాడు. ఇది గమనించి దగ్గరలోని చేపలు పడుతున్న మత్స్యకారులు వెంటనే అతడిని బయటకు లాగి 108 సహాయంతో అవనిగడ్డ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

వ్యక్తిని కాపాడిన జాలర్లు

విజయవాడ సమగ్రాభివృద్ధికి సత్వర చర్యలు : కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ : రాష్ట్ర రాజధాని అమరావతికి ముఖద్వారమైన విజయవాడ నగర అవసరాలకు తగ్గట్టు ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవసరమైన సవివర ప్రాజెక్టు నివేదికల (డీపీఆర్) రూపకల్పనపై వివిధ శాఖల అధికారులు కృషిచేయాలని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో ఎంపీ కేశినేని శివనాథ్.. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబుతో కలిసి రహదారులు, భవనాలుబీ విజయవాడ నగరపాలక సంస్థ, రెవెన్యూ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. మహానాడు రోడ్డు నుంచి నిడమానూరువరకు ఫ్లైఓవర్‌తో పాటు తొలిదశలో గన్నవరం నుంచి మెట్రో కారిడార్ పనులు పూర్తయితే విజయవాడ మరింత శరవేగంగా అభివృద్ధి పథంలో పయనించనున్న నేపథ్యంలో ఆ పనులు పూర్తయ్యేలోపు ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేయాల్సిన ప్రత్యామ్నాయ మార్గాలపై మ్యాపుల ఆధారంగా చర్చించారు. పార్కింగ్ స్థలాలు, వంతెనలు, జంక్షన్ల అభివృద్ధి, ప్రత్యామ్నాయ రహదారులు, రహదారుల అనుసంధానం తదితరాలపై చర్చించారు. రివర్‌బండ్ సుందరీకరణ, హిల్స్ రెయిలింగ్, కాళేశ్వరరావు మార్కెట్ జంక్షన్ సుందరీకరణ, గాంధీ హిల్ అభివృద్ధి, కేదారేశ్వరరావుపేట-టన్నెల్ రహదారి విస్తరణ, చిట్టినగర్ జంక్షన్ సుందరీకరణ, వాటర్ ఫౌంటెయిన్‌తో సితార జంక్షన్ సుందరీకరణ, టన్నెల్-గొల్లపూడి 200 అడుగుల రహదారి సుందరీకరణ, కష్టలంక కట్ట సుందరీకరణ, వాక్‌వేలు తదితరాలపై సమావేశంలో చర్చించారు. విపత్తు నిర్వహణ ప్రణాళికలో భాగంగా మూడు నియోజకవర్గాల పరిధిలో సైక్లోన్ సెంటర్ల ఏర్పాటుపైనా సమావేశంలో చర్చించారు. సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, వీఎంసీ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ప్రాజెక్టులు) సి.సత్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ పశ్చిమ నియోజక వర్గంలోని 50వ డివిజన్ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు గత 15 సంవత్సరాలుగా పూర్తి చేయకుండా వినియోగంలోకి తీసుకురావడం వల్ల యుజీడీ వ్యవస్థ దెబ్బతిని కోట్ల రూపాయల నిధులు వృథా అవుతున్నాయని సిపిఎం ఫ్లోర్ లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు అన్నారు. నన్నే సాహెబ్ వీధిలో యూజీడీ హౌస్ కనెక్షన్ ఏర్పాటు చేయకుండా రోడ్డు పనులు ప్రారంభించడం వల్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని ఈ విషయమై సర్కిల్ 1 ఇంజనీరింగ్ అధికారులకు సత్యబాబు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో స్పందించిన అధికారులు సంబంధిత పనులను గురువారం చేపట్టారు. ఈ పనులను సత్యబాబు పరిశీలించారు. ఆయన వెంట శ్రీనివాస్, ఆర్.సాయి తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : క్షయ వ్యాధి పట్ల విద్యార్థులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని కొత్తపేటలోని షేక్ రాజాసాహెబ్ మినీ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలోని టి బి విభాగం టి బి హెల్త్ విజిటర్ లలిత కుమారి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ టి బి విభాగం అధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్న టి బి నియంత్రణ మాసోత్సవాలు సందర్భంగా గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఫిబ్రవరి 24 నుండి మార్చి 24 వరకూ ఈ క్షయ నియంత్రణ అవగాహన కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తపేటలోని నగరపాలక సంస్థ అన్నపూర్ణ దేవి ఉన్నత పాఠశాల విద్యార్థులకు లలిత కుమారి విద్యార్థులకు క్షయ వ్యాధి నియంత్రణ జాగ్రత్తలు వివరించారు. అన్నపూర్ణదేవి పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. టి.బి వ్యాధి నియంత్రణ కోసం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే టి.బి హెల్త్ విజిటర్ లలిత కుమారితో పాటు ట్రీట్‌మెంట్ సూపర్ వైజర్ ఫ్రాన్సిస్, జోసెఫ్ తంబి తదితరులు పాల్గొన్నారు.

మా ఇంటిని కబ్జాకోరుల నుంచి కాపాడండి

వృద్ధ దంపతుల మొర

ప్రజాశక్తి - వన్‌టౌన్ : తమ భవనంలోని షాపుల్లో అద్దెకు వుంటున్నవారు తమ భవనాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, వారి నుంచి తమకు ప్రాణహాని ఉందని, తమను సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌లు రక్షించాలని వృద్ధ దంపతులు మద్దుల దామోదరం, మద్దుల లక్ష్మీ అనంత రాజేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం వన్‌టౌన్ తారాపేట పీనా మొహమ్మద్ వీధిలోని తమ భవనం వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ 70 ఏళ్ల వృద్ధుడినైన తనపై షాపుల అద్దెదారులు మానుకొండ శ్రీనివాస్, మిరియాల హరీష్, అల్లాడ నరసింహారావు ఒక పథకం ప్రకారం తమపై అక్రమ కేసు పెట్టారని అన్నారు. తాము ఈ పాతబిల్డింగ్ స్థానంలో కొత్త నిర్మాణం చేపడతామని గతంలో అద్దెదారులకు చెప్పామని, వారు కోరినట్టుగా దఫదఫాలుగా రెండు సంవత్సరాలు టైం ఇచ్చామని చెప్పారు. అద్దెదారుల జెసిబితో షాపులు తొలగించాలని చూసినపుడు ఆయా షాపుల్లో కొంత సామాన్లు ఉంచడం చూసి ఖంగుతిన్నామని, వెంటనే షాపుల కూల్చివేతను ఆపేసామని చెప్పారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫిర్యాదు తీసుకోవడం లేదని అన్నారు. తమ కుమారుడు అమెరికాలో ఉంటున్నాడని అద్దెదారులు తమను ఎంతో వేధిస్తున్నారని, జనసేన నాయకుల పేర్లు చెప్పి బెదిరిస్తున్నారని వారు చెప్పారు.

విలేకరులతో ఆవేదన వ్యక్తంచేస్తున్న మద్దుల దామోదరం, లక్ష్మి దంపతులు

బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని జెఆర్‌సి జూనియర్ కళాశాలలో గురువారం ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పదో తరగతి మోడల్ పరీక్ష విద్యార్థులకు బహుమతులు ప్రధాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెఆర్‌సి విద్యాసంస్థల కరెస్పాండెంట్ పెనుగొండ వెంకటరాజీవ్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.ఎన్ రమేష్, లైఫ్ స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాజు, ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు జి.గోపినాయక్, ఎన్టీఆర్ జిల్లా బాలికల కన్వీనర్ ఎస్.కె జాహిద, ఎస్ఎఫ్ఐ జగ్గయ్యపేట మండల నాయకులు ప్రణయ్ తేజ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మార్చి నెలలో నిర్వహించే పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించాలని కోరారు. ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి మోడల్ పరీక్షల్లో స్కూల్ వారీగా ఫస్ట్, సెకండ్ వచ్చిన వారికి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే విద్యార్థులు అందరూ కూడా ఒక లక్ష్యం పెట్టుకొని ముందుకు వెళ్లాలని వారు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాగే మంచి మార్కులతో ముందుకు వెళ్లాలని సూచించారు. జగ్గయ్యపేట మండలం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు.

కేంద్రీయ విద్యాలయంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

విజయవాడ : 2025-26 విద్యా సంవత్సరానికి కేంద్రీయ విద్యాలయం నెం-1 విజయవాడలో అడ్మిషన్లు ప్రారంభించినట్టు ప్రిన్సిపాల్ ఎస్.ఆదిశేషుశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాలయ సంఘటన్, (న్యూఢిల్లీ) విడుదల చేసిన ప్రకటనను వివరిస్తూ విజయవాడ కేంద్రీయ విద్యాలయ నెం.1లో ఒకటో తరగతి, బాల వాటిక 3లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రవేశ దరఖాస్తులు ఆన్‌లైన్‌లో చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. 2024 మార్చి 7వ తేదీ ఉదయం 10 గంటల నుంచి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమై 2025 మార్చి నెల 21వ తేదీ వరకు కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఒకటో తరగతి ప్రవేశానికి కనీస వయో పరిమితి మార్చి 31వ తేదీ నాటికి ఆరు సంవత్సరాలు నిండి ఉండాలని ఏప్రిల్ (2025) నాటికి నిండిన వారు కూడా అర్హులేనని పేర్కొన్నారు. గరిష్ఠ వయోపరిమితి 8 సంవత్సరాలలోపు ఉండాలని తెలిపారు. బాల వాటిక -3 ప్రవేశం కోరే వారు మార్చి 31 నాటికి ఐదు సంవత్సరాలు నిండి ఉండాలని, అలాగే ఏప్రిల్ ఒకటో తేదీ నాటికి ఐదు సంవత్సరాలు నిండిన వారికి అవకాశం ఉంటుందని తెలిపారు. వీరికి గరిష్ఠ వయోపరిమితి ఏడు సంవత్సరాల నిండి ఉండకూడదని తెలిపారు. ఒకటో తరగతికి దరఖాస్తు చేసుకునేవారు https://kvsonlineadmission.kvs.gov.in ను వీక్షించవచ్చని బాలవాటిక -3 దరఖాస్తు చేయాలనుకునేవారు https://balavatika.kvs.gov.in వెబ్‌సైట్‌లను వీక్షించొచ్చని పేర్కొన్నారు.

దేవస్థానంలో వేలం

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలులో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో యాత్రికులు సమర్పించే పాలు పప్పులు, బియ్యం, వగైరాలు ఏడాది పాటు వసూలు చేసుకునే హక్కునకు వేలంపాట నిర్వహించారు. ఆ వేలంపాట ద్వారా ఆదాయానికి రూ.4.60 లక్షలు ఆదాయం వచ్చినట్లు యువ కిషోర్ కుమార్ తెలిపారు. ఆలయ ఆవరణంలో నిర్వహించిన బహిరంగ వేలంపాటలో ఒర్సు గోపయ్య పాటదారునిగా నిలిచి హక్కును పొందారు. షేర్ మహమ్మద్ పేట గ్రూపు ఆలయ ఇఒ ఎ.వైష్ణవి, ఇఒలు ఉమాపతి, తిరుమలేశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

20 లోపు పన్ను బకాయిలు వసూలు చేయాలి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయ మీటింగ్ హాల్‌లో రెడ్డిగూడెం మండలంలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు, విస్తరణాధికారి వారితో విజయవాడ డివిజనల్ పంచాయతీ అధికారి జి.వి.యస్.వి.రాఘవన్ ఇంటి పన్నులు వసూలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో ఇంటి పనులు, కుళాయి ఫీజులు, లైసెన్స్ ఫీజులు, సెల్ టవర్ ఫీజులు, చేపలపాటల సొమ్ములు మొదలగు అన్ని రకాల బకాయిలు 100శాతం వసూలు చేయాలని ఆదేశించారు. 100శాతం బకాయిలు వసూలు చేయని పంచాయతీ కార్యదర్శులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం మండల పంచాయతీ విస్తరణాధికారి పి.ప్రభాకర్‌రావు, పంచాయతీ కార్యదర్శులు ఎస్.రామారావు, కె.టి రాజు, యం.భాస్కర రావు, ఎం.వెంకటేశ్వర్లు, డి.వాణి శ్రీ, జి.యువరాజు, బి.లక్ష్మీ నారాయణ, సి.హెచ్.బుచ్చిబాబు, కె.రాజేష్ పాల్గొన్నారు.

పరిశుభ్రతతో అనారోగ్య సమస్యలకు దూరం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కేతనకొండ నర్సింగ్ కళాశాల ఆధ్వర్యంలో కొత్తగేటులోని ప్రభుత్వ పాఠశాలలో వైద్య పరీక్షలు గురువారం నిర్వహించారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొత్త గేటు ఎపి మోడల్ ప్రైమరీ స్కూల్లో కేతనకొండలోని ఫ్లోరెన్స్ నైటింగేల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫ్లోరెన్స్ నైటెంగిల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ నలిగల ఉషారాణి విద్యార్థులకు ఆరోగ్య సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఆరోగ్యం పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం పిల్లలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ఆరోగ్య సమతుల్యత, ఆహారపు అలవాట్లు గురించి వివరించారు. కళాశాల యాజమాన్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యమ్మ, మెడికల్ ఆఫీసర్ విజయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇఫ్తార్ ఏర్పాటు

ప్రజాశక్తి - వన్ టౌన్ : రంజాన్ మాసం పరమ పవిత్రమని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా గురువారం సాయంత్రం వన్ టౌన్ వించిపేట షాహీ మసీదు వద్ద ఉన్న యూసుఫ్ నివాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఉపవాసం ఉన్నవారు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో చేసే ప్రతి పుణ్యకార్యాలు అధిక ఫలాలు ఇస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ అల్లా మార్గంలో పయనిస్తూ ఎదుటివారి పట్ల జాలి, దయ, కరుణ, ప్రేమను కలిగి ఉండాలని సూచించారు. యూసుఫ్, కములు, అక్బర్, అన్వర్ పాల్గొన్నారు.

రేషన్ షాపులు తనిఖీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండల పరిధిలోని , రుద్రవరం గ్రామములోని 2 చౌక ధరల దుకాణాలను జిల్లా అధికారులు గురువారం సాధారణ తనిఖీలలో భాగంగా రెడ్డిగూడెం తహశీల్దారు జె.సుశీలదేవి తనిఖీ చేశారు. సదరు తనిఖీల్లో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గంధం పుల్లయ్య, విఆర్ఓ పి.నాగజ్యోతి పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి

ప్రజాశక్తి - తిరువూరు : విద్యా హక్కు చట్టం ప్రకారం బడిఈడు పిల్లలు పనిలో కాకుండా, బడిలో ఉండాలని తిరువూరు మండలం, గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానో పాధ్యాయులు ఎంవి. సాయిరాం అన్నారు. గానుగపాడు, చౌటపల్లి గ్రామాల్లో పర్యటించి, బడి ఈడు పిల్లల వివరాల ను సేకరించారు. పిల్లల్ని పనికి పంపి వారి బంగారు భవిష్యత్తును నాశనం చేయవద్దని, చదువు కుంటే మీ భవిష్యత్తే మార్చు గలుగు తారని తల్లిదండ్రులకు చదువు ప్రాధాన్య తను ప్రధానోపాధ్యాయులు వివరించారు. ఉపాధ్యాయులు ఎం.రాం ప్రదీప్, ఎస్.రామారావు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు మండలంలోని వెల్లర్తిపాడు గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో ఐదు లక్షల రూపాయలతో నిర్మించనున్న గ్రామ సర్పంచి అక్కు కమల శంకుస్థాపన చేశారు. గ్రామంలో వైయస్సార్సీపి మండల అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు నాయకులు పొన్నం శివాజీ, బాలాజీ, వెంకయ్య, వేదాద్రి , నక్క సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

లారీ బోల్తా

ప్రజాశక్తి - వీరులపాడు : నరసింహారావుపాలెం సమీపంలోని మూలమలుపు వద్ద లారీ అదుపుతప్పి బోల్తా పడింది. బుధవారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటనలో డ్రైవర్, క్లీనర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం... వీరులపాడు మండలం అల్లూరు గ్రామం నుంచి మొక్కజొన్న లోడుతో లారీ హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో జుజ్జూరు తోటమూల వద్దకు వచ్చేసరికి లారీ అదుపుతప్పి బోల్తా కొట్టింది. తరచూగా ఈ మూల వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని, అధికారులు ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా ఇక్కడ మూలమలుపుసూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు పేర్కొంటున్నారు.

వంతెన నిర్మాణం జరిగేనా...



వంతెన నిర్మించాల్సింది ఇక్కడే

- గతంలో నిధుల కేటాయింపు
- ఇరిగేషన్ శాఖ అభ్యంతరంతో నిలిచిన పనులు
- రైతులు, జగనన్నకాలనీ వాసుల తీవ్ర ఇబ్బంది

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం కేసరపల్లి శివారు అప్పారావుపేట వద్ద ఏలూరు కాలవపై వంతెన నిర్మాణం జరిగేనా.. మా సమస్యలు తీరేనా అని జగనన్న కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వం ఇక్కడ వంతెన నిర్మాణం కోసం నిధులు కేటాయించినప్పటికీ ఇరిగేషన్ శాఖ నుంచి అభ్యంతరాలు రావడంతో పనులు నిలిచిపోయాయి. అనంతరం అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం తొమ్మిది నెలలు గడిచినా వంతెన నిర్మాణం ఊపే ఎత్తకపోవడంతో రైతులతో పాటు జగనన్న కాలనీలో గృహాల లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం వంతెన నిర్మాణ ప్రతిపాదనను పక్క న పెట్టిన అధికారులు ప్రత్యామ్నాయ రహదారి మార్గాలపై దృష్టి పెట్టారు. ఈ ప్రక్రియలో జరుగుతున్న జాప్యం కారణంగా గృహ నిర్మాణాలు చేప ట్టేందుకు లబ్ధిదారులు ముందుకురావడం లేదు.

4 వేల మందికి ఇళ్ల స్థలాలు...

ఏలూరు కాలువ పక్కనే ఏర్పాటు చేసిన జగనన్న కాలనీ లేఅవుట్ మండలంలోనే అతి పెద్దది. ఇక్కడ అప్పటి వైసీపీ ప్రభుత్వం అసైన్డ్ భూమి పది ఎకరాలతో పాటు మరో 78 ఎకరాలు రైతుల నుంచి కొనుగోలు చేసింది. మొత్తం 88 ఎకరాల విస్తీర్ణంలో అభివద్ధి చేసిన ఐదు లే అవుట్లలో 3,198 ప్లాట్లను కేసరపల్లి, గన్నవరంతో పాటు మరో ఐదు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కేటాయించారు. లబ్ధిదారులు గహ నిర్మాణాలు చేసుకునేందుకు వీలుగా విద్యుత్, రహదారులు, తాగునీటి సదుపాయాలను ప్రభుత్వం కల్పించింది. ఈ లేఅవుట్కు వెళ్లేందుకు కేసరపల్లి శివారు అప్పారావుపేట వద్ద ఏలూరు కాలువపై వంతెన నిర్మాణానికి గత ప్రభుత్వం రూ.3 కోట్లు నిధులు కేటాయించింది. టెండర్ ప్రక్రియను పూర్తిచేసి పనులు ప్రారంభించే సమయానికి భవిష్యత్లో రవాణా అవసరాల దష్ట్యా వంతెన ఎత్తుపై ఇరిగేషన్ శాఖ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. దీంతో వంతెన నిర్మాణంలో మార్పులు చేసి గత వేసవి కాలంలో పనులు చేపట్టేందుకు అధికారులు సిద్ధమై నప్పటికీ ఎన్నికల కోడ్ వల్ల నిలిచిపోయింది. దీనివల్ల జగనన్న కాలనీలో గహ నిర్మాణాలు చేపట్టే లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం కాలనీవాసులు రహదారి మార్గం గా ఉపయోగిస్తున్న ఏలూరు కాలువ గట్టు కూడా ఇటీవల భారీ వర్షాలకు కోతకు గురై రాకపోకలకు అనుకూలంగా లేదు. దీంతో గహ సామగ్రి తరలిం పు కష్టతరంగా మారిందని లబ్ధిదారులు వాపోతు న్నారు. ఇప్పటి వరకు కాలనీలో గహ నిర్మాణాలు చేపట్టేందుకు 950 మంది వరకు దరఖాస్తు చేస్తుకు న్నారు. వీరిలో 83 గహాలు నిర్మాణం పూర్తికాగా, మరో 100 ఇళ్ల వరకు నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయి. ఇక్కడ వంతెన నిర్మాణం చేస్తే మిగిలిన లబ్ధిదారులు కూడా గహ నిర్మాణాలు చేపట్టేందుకు ముందుకువచ్చే అవకాశాలు ఉన్నాయి.

రైతులకు మిగిలింది ఎదురుచూపులే...

అప్పారావుపేట వద్ద ఏలూరు కాలువపై వంతెన నిర్మించాలనేది పరిసర గ్రామాలకు చెందిన రైతుల దశాబ్దాల కల గతంలో బల్లకట్టు ద్వారా రైతులు, వ్యవసాయ కూలీలు వంట పొలాలకు రాకపోకలు సాగించేవారు. కాలక్రమేణా బల్లకట్టు తుప్పుపట్టి మూలన పడడంతో పొలాలకు వెళ్లేందుకు సుమారు మూడు కిలోమీటర్లు చుట్టూ తిరిగిరావాల్సిన పరిస్థితి వచ్చింది. ఇక్కడ వంతెన నిర్మాణం చేయాలని రైతులు ఎన్నోసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వంతెన నిర్మిస్తే రైతులు పండించిన పంటలను కూడా సులభంగా ఇళ్లకు తరలించుకునే అవకాశం ఉంటుంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పంధించి వంతెన నిర్మాణా దీనికి చర్యలు తీసుకోవాలని రైతులు, జగనన్న కాలనీ వాసులు కోరుతున్నారు.

ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మాణానికి సన్నాహాలు

కట్టా వెంకటశివయ్య, తహసీల్దారు. గన్నవరం

కేసరపల్లి లేఅవుట్ కు ప్రత్యామ్నాయ రహదారి మార్గంపై సీఆర్డిఎ అధికా రులు దష్టి సారించారు. లేఅవుట్ నుంచి గన్నవరం-కంకిపాడురోడ్డుకు అనుసంధానించే విధంగా రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలను సీఆర్డీఏ సిద్ధం చేస్తోంది. ఏలూరు కాలువపై వం తెన నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాద నలు వెళ్లినప్పటికీ ఇంకా ఎటువంటి ఉత్త ర్వులు రాలేదు.

"కొమ్మారెడ్డి' విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ర్యాంకులు

ప్రజాశక్తి-బంటుమిల్లి : గత నెల పదో తేదీన రాజమండ్రి ఎడ్యుకేషన్ స్పెషల్, రాజమండ్రి వారిచే రాష్ట్ర వ్యాప్తంగా 3 వ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన గోదావరి టాలెంట్ టెస్ట్ మ్యాథ్స్, సైన్స్ ఒలింపియాడ్ ఫలితాల్లో తమ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ టాలెంట్ టెస్ట్లో మా స్కూల్ నుండి 3 వ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థులు 175 మంది పాల్గొన్నారన్నారు. ఈ ఫలితాలలో తమ స్కూల్ విద్యార్థులు 6 గురు రాష్ట్ర స్థాయి ర్యాంకులు, 6గురు విద్యార్థులు జిల్లా స్థాయి ర్యాంకులు సాధించారన్నారు. రాష్ట్ర స్థాయిలో అమత హాసిని (4 వ తరగతి), భువన సిరి (9 వ తరగతి), టి. యుగింద్రవర్మ (10 వ తరగతి), టి. నిత్య శ్రీ (10 వ తరగతి), వి. దీదీప్య (10 వ తరగతి), యశ్వంత్ (10 వ తరగతి)లు ర్యాంకులు సాధించారన్నారు. జిల్లా స్థాయిలో అమత హాసిని (4 వ తరగతి), కె. పుష్యమీశ్రీ (4 వ తరగతి), టి. కార్తీక్ శ్రీ వీరగంగరాజు (7 వ తరగతి), మేఘన (8 వ తరగతి), జయంత్ కార్తికేయ (9 వ తరగతి) విగ్నేష్ శివసాయి (10వ తరగతి)లు ర్యాంకులు సాధించారన్నారు. ప్రతిభ కనబరచిన ఈ విద్యార్థులను కిషోర్తోపాటు స్కూల్ సెక్రటరీ, కరెస్పాండెంట్ కె.యస్. వి.టి. శోభ, స్కూల్ హెచ్ఎం ఎన్. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

యువత సేవాభావం అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-గన్నవరం : గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు మేలు జరగాలంటే యువకులు డబ్బు సంపాదించడంతో పాటు సేవాభావం అలవాటు చేసుకోవాలని ఎంపీటీసీ సభ్యులు సొంటి కిషోర్ అన్నారు. గురువారం కేసరపల్లి పెట్రోల్ బంక్ సెంటర్లో చిన్ని యువసేన ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, పంచాయతీ వార్డు మెంబర్ జాస్తి శ్రీధర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీధర్ కేక్ కట్ చేసి యువకులకు తినిపించారు. యువ అభిమానుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కిషోర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న యువకులకు నేను ఉన్నా అంటూ శ్రీధర్ ముందుకొచ్చి సహాయం చేయడం గొప్ప విషయం అన్నారు. మంచి పనులు చేసే వారికి ప్రజల్లో గుర్తింపు ఉంటుందన్నారు. చిన్ని యువసేన నాయకులు కెళ్లా రాంప్రసాద్ మాట్లాడుతూ.మామయ్య పొట్లూరి బసవరావు ఆశయాల బాటలో ముందుకు సాగుతున్న శ్రీధర్కు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. పంచాయతీ సెంటర్లో అన్నదానం చేశారు. కేసరపల్లి సర్పంచ్ లక్ష్మీమౌనిక, బోయపాటి తారక రామారావు, చంద్రశేఖర్, రత్తయ్య, వీరబాబు పాల్గొన్నారు.

జాస్తి శ్రీధర్కు కేక్ తినిపిస్తున్న బసవరావు దంపతులు

ప్రాంగణ ఎంపికల్లో నలుగురికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ అనుబంధ సంస్థగా ఉన్న జిఇ ఏరోస్పేస్ వారు ఫిబ్రవరి 28 న నిర్వహించిన ఆన్లైన్ ప్రాంగణ ఎంపికలలో గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ మెకానికల్ విద్యార్థులు పి.మహేష్, ఆర్.తనుష్, పి.ఐ.ఎస్.మెహర్, యు.సత్యనారాయణ లు వార్షిక ఆదాయం రూ.2 లక్షలతో కొలువులు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య, సైనిక, నౌకాదళం భారతదేశంలో విమానయాన రంగం వేగంగా అభివద్ధి చెందుతున్న నేపథ్యంలో ఈ సంస్థలో అతిపిన్న వయస్సులోనే తమ విద్యార్థులు కొలువులు సాధించడం సంతోషంగా వుందని అన్నారు. కొలువులు సాధించిన మెకానికల్ విద్యార్థులకు ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్స్ ఆఫీసర్, ఎలక్ట్రికల్ విభాగాధిపతి ఎమ్.వినయ్ ని, మెకానికల్ విభాగాధిపతి ఎస్.సురేష్ను, విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందిచిన అధ్యాపకులను యాజమాన్య సభ్యులు చైర్మన్ డా.వల్లూరుపల్లి నాగేశ్వర రావు , సెక్రటరీ,కరెస్పాండెంట్ వల్లూరుపల్లి సత్యనారాయణ రావు కో - సెక్రటరీ కరెస్పాండెంట్ వల్లూరుపల్లి రామకష్ణలు అభినందించారు.

యుజి మొదటి సెమిస్టర్లో 59.65 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయ పరిధిలోని అనుబంధ కళాశాలలకు సంబంధించి యూ జి మొదటి సిమిస్టర్ ఫలితాలను గురువారం విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి డా.పి.వీర బ్రహ్మాచారి తెలిపారు. 7212 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 4302 మంది ఉత్తీర్ణత సాధించారని ఉత్తీర్ణతాశాతం 59.65 అని తెలిపారు. పునఃమూల్యాంకనం కొరకు దరఖాస్తు చేసుకొనేవారు మార్చి 19 వరకు వెబ్సైట్ లో సూచించిన రుసుం చెల్లిచి దరఖాస్తు చేసుకొనవచ్చని అన్నారు. పునః మూల్యాంకన పూర్తి వివరాలను వెబ్సైట్లో www.kru.ac.in పొందుప రచినట్లు వీర బ్రహ్మాచారి తెలియజేశారు.

ఇన్స్పైర్ అవార్డుకు 'సెయింట్ జాన్స్' విద్యార్థినుల ఎంపిక

ప్రజాశక్తి-బంటుమిల్లి : చిన్న వయసులోనే ప్రతిభావంతులైన విద్యార్థులను సైన్స్ అధ్యయనం చేయడానికి, పరిశోధనావృత్తిని కొనసాగించడానికి 6 నుంచి 10 తరగతి విద్యార్థులకు ఇన్స్పైర్ పథకం ఉపయో గపడుతుందని, ఈ పథకం కింద తమ పాఠశాల విద్యార్థినీలు ఎంపికయ్యారని బంటిమిల్లి సెయింట్ జాన్స్ స్కూల్ కరస్పాండెంట్ సాబుజాన్ తెలిపారు. ఇన్స్పైర్కు విద్యార్థినీలు సాన్విక (ఆరో తరగతి) వర్షిని(ఏడో తరగతి) ఎంపికయ్యారని, వీరికి ఒక్కక్కరికీ 10,000 రుపాయల నగదు ప్రోత్సాహం ఉంటుందన్నారు.. స్కూలు అవరణలో జరిగిన కార్యక్రమంలో సాబు జాన్, ప్రధానోద్యాపకులు ఝాన్సీ, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థినీలకు అభినందనలు తెలిపారు.

మాధురికి 'ఉమెన్ ఆఫ్ ఎక్స్లెన్స్-2025' జాతీయ పురస్కారం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం పాపవినాశనం గ్రామానికి చెందిన ప్రముఖ కిడ్నీ వ్యాధుల నిపు ణులు డాక్టర్ గొరిపర్తి శశిధర్ సతీమణి, ప్రముఖ చర్మ వ్యాధుల నిపుణురాలు డాక్టర్ గొరిపర్తి అర్చన మాధురికి అరుదైన గౌరవం దక్కింది. ఆమె నారీరత్న 'ఉమెన్ ఆఫ్ ఎక్సలెన్స్-2025' జాతీయ పురస్కా రానికి ఎంపికయ్యారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల తొమ్మిదోతేదీన విజయవాడ గాంధీనగర్లో జరిగే మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె పురస్కారాన్ని అందుకోనున్నారు. శ్రీశ్రీ కళావేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

వేణుగోపాలస్వామి ప్రతిష్ట మహోత్సవం

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో ఉన్న రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. గ్రామస్తులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ వర్రె నరేష్ బాబు, గ్రామ పార్టీ నాయకులు తుంగల వేణుగోపాలస్వామి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు పాల్గొని నూతన ప్రతిష్ట మూర్తులను దర్శించుకున్నారు.

ఫింగర్ ప్రింట్ స్కానర్‌తో అనుమానితుల గుర్తింపు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రైనింగ్ ఐపిఎస్ అధికారి మనిషా రెడ్డి ఆదేశాల మేరకు చిల్లకల్లు ఎస్ఐ సూర్య శ్రీనివాస్ ఉత్తర్వుల మేరకు చిల్లకల్లు పోలీస్ కానిస్టేబుల్ మధు, రామకృష్ణ అనుమానిత వ్యక్తులను, పాత నేరస్తులను గురువారం ఫింగర్ ప్రింట్ స్కానర్ ద్వారా గుర్తించారు. ఈ నేపథ్యంలో అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్ స్కానర్ ద్వారా గుర్తించే పనిలో సిబ్బంది ఉన్నారు.

కంటి పరీక్ష యంత్రం అందజేత

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ దేవినేని వెంకటరమణ ఏరియా ప్రభుత్వ హాస్పిటల్‌లో కంటికి సంబంధించి సుమారు 1.80లక్షలతో ఆటో రిఫ్రాక్టో మీటర్ ట్రయిల్ బాక్స్ ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య సౌజన్యంతో చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు సూపరిండెంట్ సత్యనారాయణ, సహాయ సహకారాలతో అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు కంటి విభాగం డాక్టర్స్ స్వప్నలత శేషు కుమారికి అందజేశారు. ఈ సదుపాయాన్ని నియోజకర్గ ప్రజలు చుట్టు పక్కల ప్రజలు వినియోగించు కో గలరని చైర్మన్ నాగేశ్వరరావు కోరారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మహిళలకు ఉచిత ఆరోగ్య శిబిరం కాకతీయ సేవా సమితి కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు కాకతీయ సేవా సమితి ప్రతినిధులు గురువారం తెలిపారు. ఈ వైద్య శిబిరంలో గైనకాలజిస్ట్ ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం.అరుణ, డాక్టర్ ఎం.జయశ్రీ, డాక్టర్ ఎం.హిమబిందు, రుమటాలజిస్ట్ డాక్టర్ కె రమ్యశ్రీ, డెంటిస్ట్ డాక్టర్ వి సౌమ్య పాల్గొంటారు. లైఫ్ లైన్ డయాగ్నస్టిక్స్ విజయవాడ, నందిగామ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించబడును. కావున మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

హేమాద్రి సిమెంట్స్‌ను యధావిధిగా కొనసాగించాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

మండలంలోని వేదాద్రి గ్రామంలోని ఎస్ఆర్ఎమ్ గ్రూప్ వారి ఆధ్వర్యంలో నడుపుతున్న హేమాద్రి సిమెంట్ అర్థాంతంగా నిలిపివేయటం దారుణమని వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠరావు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ వేమాద్రి సిమెంట్ అర్ధాంతంగా నిలిపివేయటం అనే నిర్ణయం వల్ల కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. ఎటువంటి సమాచారం లేకుండా వర్కర్లను తొలగించటంతో వారు రోడ్డున పడ్డారని కట్టెలు కొడుతూ వారి కుటుంబాలను జీవనాధారం కలిపించుకునే విధానానికి ఎస్ఆర్ఎం గ్రూపు నిర్ణయం ఉందని ప్రభుత్వం పరిధిలో ఉన్న మైనింగ్ సాంకేతిక సమస్యను కోర్టు ద్వారా పరిష్కారం చేసుకోవాలని, హేమాద్రి యాజమాన్యంగా ఉన్న ఎస్ఆర్ఎమ్ గ్రూప్ వారు ఈ ఫ్యాక్టరీ పున:ప్రారంభించే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఎల్ఓసి పత్రాలు అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

పట్టణంలోని కొలిమి బజారునకు చెందిన షేక్ నజీర్ కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు గాయపడగా జగ్గయ్యపేట నుండి మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. వారి ఆర్థిక పరిస్థితి బాగోలేనందున, వారి ఆర్థిక పరిస్థితిని గోగుల సీతారాములు, కర్ల జోజి ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే స్పందించిన ఎంఎల్ఎ తాతయ్య ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 1,75,000 విలువ గల ఎల్ఓసి మంజూరు చేయించి గురువారం ఎల్ఓసి పత్రాన్ని బాధితుడు షేక్ నజీర్ కుటుంబ సభ్యులకు అందించారు.

ఈ రోడ్డుకు మరమ్మతులు జరిగేనా !

ప్రజాశక్తి - రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండలం, అన్నేరావు పేట గ్రామం నుండి నూజివీడు మండలం, మిట్టగూడెం మీదుగా నూజివీడు వెళ్లే రహదారిని 2000 సంవత్సరంలో పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ ద్వారా నాటి ప్రభుత్వం ఈ రోడ్డుడు వేయించింది. అప్పటినుండి నేటి వరకు ఈ రోడ్డుకు కనీస మరమ్మతులు చేయడం లేదు. అన్నే రావు పేట గ్రామంలో సుమారు రెండువేల ఎకరాల్లో మామిడి పంటను రైతులు సాగు చేసుకుంటున్నారు. ఆ మామిడి ఉత్పత్తులను రైతులు మార్కెట్‌కు తరలించాలంటే అన్నేరావుపేట నుండి మిట్టగూడెం మీదుగా వయా నూజివీడు నుండి హనుమాన్ జంక్షన్ రైల్వేస్టేషన్‌కు తరలించేవారు. ఇప్పుడు ఈ రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యి కనీసం వాహన రాకపోకలకు వీలులేకుండా ప్రయాణించాలంటే చాలా ఇబ్బందిగా ఉంది. ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా రైతుల మొర ఆలకించిన వారే లేరని అన్నేరావుపేట ప్రజలు ఆవేదన

చెందుతున్నారు. కనీసం ఇప్పుడైనా ప్రభుత్వం స్పందించి ఈ రహదారిని కొత్తగా నిర్మించి రైతులకు, వాహనదారులకు రోడ్డు సౌకర్యం కల్పించవలసిందిగా ఈ పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

పాఠశాలల విలీనం విరమించుకోవాలని ఆందోళన

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలం పరిధిలో పాఠశాలల విలీన ప్రక్రియ రానున్న కాలంలో ప్రభుత్వ విద్యావ్యవస్థకు ప్రమాదం అని బడుగు బలహీనవర్గాల విద్యార్థులు పూర్తిస్థాయిలో విద్యకు దూరమవుతారని సిపిఎం మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాలలు తగ్గించారని గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలకు విద్యార్థులు రావడంలేదని కొన్ని స్కూళ్ళు మూతవేశారని ఇప్పుడు 117 జీవో వల్ల సగం పైగా స్కూల్ మూతపడుతున్నాయని రేపు రానున్న రోజుల్లో 118 జీవో వస్తే ఉన్న స్కూల్ కూడా మూతపడతాయని నాగరాజు అధికారులకు విజ్ఞప్తి చేశారు. మండలంలో 12 పంచాయతీలు ఉండగా అందులో శివారు గ్రామాలు ఉండటం వలన విద్యార్థుల రాకపోకలకు అనేక ఇబ్బందులు ఎదురవుతాయని అలాగే చెరువులు, రోడ్లు, రవాణా సౌకర్యం లేని గ్రామాలు చాలా ఉన్నాయని ఇలాంటి ప్రమాణాలు పాటించకుండా పాఠశాలల విలీనాన్ని జరపటం దుర్మార్గమని అవకాశం ఉన్న పంచాయితీలో అనుకూలంగా ఉన్న పాఠశాలను మోడల్ స్కూల్ గా తీర్చిదిద్దడం అక్కడ గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు ప్రభుత్వం ముందుకు వెళ్లొచ్చు

అధికారికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

గాని ఎలాంటి అభిప్రాయ సేకరణ లేకుండా ప్రభుత్వాలు జీవోల పేరుతో ప్రభుత్వ పాఠశాలల విలీనం చేయటం విరమించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎంఇఒ-2 సుధాకర్, ఎంపిడిఒ చినరాట్నాలుకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం విస్సన్నపేట పట్టణ కార్యదర్శి మేకల జ్ఞానరత్నం మండల కమిటీ సభ్యులు పులిబళ్ళ ఏడుకొండలు వినుకొండ శ్రీనివాసరావు విద్యార్థి సంఘ నాయకులు పెద్దబాబు రవితేజ ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

కార్మికులకు సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మించాలి

ప్రజాశక్తి జగ్గయ్యపేట: పట్టణంలో కామ్రేడ్ పిల్లలమర్రి భవన్ సిపిఐ పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో యన్.టి.ఆర్ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ మాట్లాడుతూ పారిశ్రామిక కేంద్రంగా ఈ ప్రాంతంలో సున్నపురాయి, గ్రానెట్ మరియు కంకర్ నిక్షేపాల త్రవ్వకాల గనులు ఉన్నాయని పేర్కొన్నారు. సున్నపురాయి త్రవ్వకాలను రాంకో, కెసిపి, అల్ట్రా టెక్, హేమాద్రి సిమెంట్ కర్మాగారాలు ప్రభుత్వ అనుమతులతో త్రవ్వకాల చేపడుతున్నాయన్నారు. రామచంద్రునిపేట, అనుమంచిపల్లి గ్రామంలో గ్రానైట్, చిల్లకల్లు గ్రామంలో కంకర్ త్రవ్వకాల కోసం ప్రభుత్వ అనుమతులు తీసుకోవడం జరుగుతుంది ఈ కర్మాగారాలలో కాంట్రాక్టు కార్మికులను కొంతమంది పేర్ల మీద శ్రమ దోపిడి చేయడం దారుణమని తెలిపారు. రాంకో సిమెంట్, ఇతర కర్మాగారాల వారు వారి చుట్టు పక్కల గ్రామాల్లో ఆయా కర్మాగారాల పేరుతో పేద వారి కోసం కాలనీలను, పట్టణంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ని ఏర్పాటు చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుట్టి రాయప్ప, జిల్లా చేతివృతిదారుల సంఘం అధ్యక్షులు తాడి పైడయ్య, జిల్లా నాయకులు కొట్టు రమణారావు, ఏఐవైయఫ్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు, నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి కె.బాబురావు, పట్టణ సహాయ కార్యదర్శి మాశెట్టి రమేష్, పాల్గొన్నారు.

రెడ్డిగూడెం మండలంలో మరో మద్యం షాపు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : జిల్లా కలెక్టర్ ఎన్టీఆర్ జిల్లా వారిచే గీత కులాలకు కేటాయించబడిన మద్యం షాపులకు గానూ బి .సి. భవన్ గొల్లపూడి నందు లాటరీ ప్రక్రియ నిర్వహించగా దరఖాస్తు చేసిన వారిలో మైలవరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో రెడ్డిగూడెం మండలానికి గానూ పెనుగంచి ప్రోలు కి చెందిన గాలి సాయి మణికంఠకి లాటరీ లో లభించినది ఎక్సైజ్ ఎస్ ఐ శ్రీనివాస్ తెలిపారు

ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మైలవరం : మైలవరంలోని ఆదామ్ పురానికి చెందిన మిక్కిలి ఏసేపు రెండు రోజుల క్రితం అనారోగ్య కారణంగా మృతిచెందారు. విషయం తెలుసుకున్న మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ మృతుని కుటుంబీకులను పరామర్శించి రూ.5 వేలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అండగా ఉంటుందని అన్నారు.

రుణ పరపతిని సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - తిరువూరు : స్వయం సహాయక సంఘాలు బ్యాంకుల ద్వారా తీసుకునే రుణాలు సద్వినియోగం చేసుకోవాలని తిరువూరు మండలం ముష్టికుంట్ల సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజరు పి.శ్రీనివాసరావు, సూచించారు. గురువారం ముష్టికుంట్ల సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఆవరణలో డ్వాక్రా మహిళలకు రుణాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. తక్కువ వడ్డీకి రుణాలిచ్చే సదుపాయం కేవలం డ్వారా గ్రూపులకే ఉందని, ఎటు వంటి హామీ లేకుండా ఇచ్చే ఈ రుణాలు స్వయం సహాయక సంఘాల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలన్నారు. తీసుకున్న రుణాలు సక్రమంగా, సకాలంలో తిరిగి చెల్లించి బ్యాంకులతో సంబంధాలు పెంచుకోవాలని కోరారు. స్వయం సిద్ధ. ముద్రా రుణాలు, వ్యక్తిగత రుణ సదుపాయాల గురించి కూడా మేనేజర్ వివరించారు. ఫీల్డ్ అధికారి శివ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులకు అవగాహన

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలం స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించటం ప్రాధాన్యత అవగాహన గురువారం సిఐ గిరిబాబు ఎస్ఐ జి.రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ గిరిబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని దీని వలన తమ ప్రాణాలను కాపాడుకోవడమే సురక్షితమైన ప్రయాణం హెల్మెట్ ద్వారానే సాధ్యమని ప్రమాదాల బారి నుండి బయటపడడానికి హెల్మెట్ రక్షణ అన్నారు. ఎస్ఐ జి.రామకృష్ణ మాట్లాడుతూ హెల్మెట్ ధరించుట ద్విచక్ర వాహనదారుల ప్రతి ఒక్కరి బాధ్యతని దీనిపై నిర్లక్ష్య వైఖరి వహించకూడదని వాహనదారులు సంబంధిత పత్రాలతో పాటు హెల్మెట్ తప్పనిసరి అని అతివేగం ప్రమాదమని ఈ సందర్భంగా వాహనదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ సక్రు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చెత్త నుండి సంపద తయారీ కేంద్రం సందర్శన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మూలపాడు గ్రామ పంచాయతీ చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని జిల్లా పంచాయతీ అధికారి పి.లావణ్య కుమారి గురువారం సందర్శించారు. గ్రామస్తులకు తడి చెత్త-పొడి చెత్తపై అవగాహన కల్పించారు. మాస్కులు, డైపర్స్, శానిటరీ నాప్ కిన్స్ లాంటి హానికరమైన చెత్తను రెడ్ బిన్‌లోను, తడి చెత్తను గ్రీన్ బిన్ లోను, పొడి చెత్తను బ్లూ బిన్‌లోను వేరుగా 3 డస్ట్ బిన్‌లలో వేరు చేయాలి. ప్రతిరోజు వేరు చేసిన చెత్తను పారిశుధ్య సిబ్బందికి వేరుగా అందించాలని కోరారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో వానపాముల ద్వారా ఎరువు తయారీని పర్యవేక్షించారు. కార్యక్రమంలో పంచాయతీ ఇఒ పి.అనిల్ కుమార్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పనిభారం తగ్గించాలి

ప్రజాశక్తి - తిరువూరు : ఆరోగ్యశాఖతో పాటు ఇతర శాఖలకు సంబంధించిన సర్వేలు, ఇతర పనులు తమకు అప్ప గించడంతో పనిభారం పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తిరువూరు పట్టణంలోని ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు ఆర్బన్ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి రేష్మాబేగంకు వినతిపత్రం సమర్పించారు. నగర పంచాయతీ పరిధిలో పన్నుల వసూలు. సామాజిక సర్వేల కారణంగా విధినిర్వహణలో సమతుల్యం లోపిస్తున్నందున తమకు ఇతర శాఖల పనులు అప్పగించొద్దని కోరారు.

14నుంచి తిరునాళ్ల

ప్రజాశక్తి - వత్సవాయి : శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో 14 నుండి 18 వరకు జరుగు చిన్న తిరునాళ్ల మహోత్సవానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆర్‌డిఒ బాలకృష్ణ అన్నారు. మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో చిన్న తిరుణాల మహోత్సవం సందర్భంగా వివిధ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సమావేశం నందిగామ ఆర్డీవో అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానానికి పసుపు కుంకుమ బండ్లు అనిగండ్లపాడు గ్రామం నుండి వచ్చురోజు తీసుకోవాలిసిన తగు జాగ్రతలు, సూచనలు చేశారు. అనంతరం చిన్న తిరునాళ్ళ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. శ్రీ తిరుపతమ్మ అమ్మవారి పాలక మండలి కమిటీ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు (వాసు), పెనుగంచిప్రోలు మండలం తహసిల్దార్ శాంతిలక్ష్మీ, నందిగామ ఏసిపి తిలక్, సిఐ వెంకటేశ్వర్లు, ఆలయ ఈఈ రమా, ఎంపిడిఒ శ్రీను, గ్రామ పంచాయితీ సెక్రటరీ శ్యామ్, సంబంధిత శాఖల అధికారులు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనతోనే అభివృద్ధి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో విరివిగా పరిశ్రమల స్థాపనకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని, రుణాలు మంజూరులో బ్యాంకర్లు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం స్థానిక రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న శుభం కన్వెన్షన్ హాల్లో మెగా ఎంఎస్ఎంఇ ఔట్ రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు అనువైన ప్రాంతం మన జిల్లా అని, బ్యాంకర్లు కూడా విరివిగా రుణాలు అందించేందుకు ముందుకు వస్తున్నారని, ఈ అవకాశాన్ని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సులభతరమైన ఇండస్ట్రియల్ పాలసీని ప్రభుత్వం అమలు చేస్తుందని, సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల స్థాపనతో ఈ ప్రాంతం మరింత పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఎమ్మెస్ ఎం ఇ పరిశ్రమల స్థాపన ద్వారానే అభివృద్ధి చెందాయన్నారు. అతి చిన్న దేశమైన ఇజ్రాయిల్ 1948 సంవత్సరం నుండి నేటి వరకు పారిశ్రామికంగా అభివృద్ధి చెందటం ముఖ్యంగా ఏరోనాటికల్ సెక్టార్ లో తిరుగులేని ఆధిపత్యం వహిస్తుందన్నారు. ఇందుకు ప్రధాన కారణం అక్కడ పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందటమే అని సందర్భంగా కలెక్టర్ ఉదాహరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 85 కోట్ల రూపాయల రుణాలను సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలు, మహిళా శక్తి సంఘాలకు జిల్లా కలెక్టర్ బాలాజీ అందజేశారు. కార్యక్రమంలో అగ్రికల్చరల్ బ్యాంక్ ఆఫ్ డెవలప్మెంట్, జియం తలశిల కామేశ్వరరావు, ఎన్ ఎల్ బి సి కన్వీనర్, జోన్ హెడ్ సి వి ఎన్ భాస్కరరావు, మెప్మా పీడీ పి సాయిబాబు, ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ ఆర్ వెంకట్రావు, యూబీఐ రీజనల్ హెడ్ కె .వెంకట్రావు ఉన్నారు.

మినుము పంట పరిశీలన

ప్రజాశక్తి-చల్లపల్లి : కృష్ణా జిల్లాలో నల్ల బంగారం గా పిలుచుకునే మినుము పంటనకు గిట్టుబాటు ధర కల్పించాలని ఏపీ కౌలు రైతు సంఘం కృష్ణా జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మొవ్వ మండల పరిధిలోని పలు గ్రామాలలో గ్రామాలలో స్థానిక రైతులు నవీన్ రమేష్ సుధీర్ లతో కలిసి కలిసి బుధవారం పర్యటించి మినుము పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సీజన్లో మినుము పంట ధర 100 కేజీలు సుమారు 9 వేల రూపాయలు ఉండేదని, ప్రస్తుతం 7500 నుంచి 7900 రూపాయల వరకు ఈ సీజన్ ధర నడుస్తుందన్నారు. రైతులు గత సీజన్ కన్నా ఈ సీజన్ కు మినుము ధర తగ్గటంతో రైతాంగం ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు

అవనిగడ్డలో మాట్లాడుతున్న మండలి వెంకట్రాం

యూత్ పార్లమెంట్‌కు యువత తరలిరావాలి

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : ఈ నెల 15, 16 తేదీలలో గుంటూరు టీ జె పి ఎస్ కళాశాలలో జరిగే యూత్ పార్లమెంట్‌లో పాల్గొనేందుకు యువత సన్నద్ధం కావాలని కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం శ్రావణి పిలుపునిచ్చారు. ఇందుకోసం ఈ నెల 9 వ తేదీ లోపు మై భారత్ పోర్టల్ లో వికసిత భారత్ అనే అంశం పై ఒక నిమిషం నిడివి గల వీడియో రూపొందించి అప్లోడ్ చేయాలని కోరారు. ఈ అవకాశాన్ని కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలో నీ కళాశాలల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు వినియోగించుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

యువత సామాజిక బాధ్యతతో మెలగాలి

- కెయు ఉపకులపతి ఆచార్య కె రాంజీ

మాట్లాడుతున్న వీసీ కూన రాంజీ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : ప్రజలు ముఖ్యంగా యువత సామాజిక బాధ్యతతో వ్యవరించాలని కృష్ణా విశ్వవిద్యాలయం ఆచార్య కూన రాంజీ సూచించారు. తమ సొంత ఆస్తులు ఎంత జాగ్రత్త గా కాపాడుకుంటామో ప్రజలకు చెందిన ప్రభుత్వ ఆస్తులను అంతే జాగ్రత్తగా రక్షించుకోవాలని ఆయన పేర్కొన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆయన ప్రారంభ ఉపన్యాసం చేశారు. కృష్ణా విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి, జాతీయ కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు ఆచార్య ఎన్. రామకృష్ణారావు పర్యావరణం లో చోటుచేసుకుంటున్న మార్పులు పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విశదీకరించారు. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, డీన్ ఆచార్య వైకే సుందర కృష్ణ, పలువురు ఆచార్యులు, సహాయ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అన్నసమారాధన

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు శివారు స్వతంత్రపురం గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. గురువారం మొవ్వ ఉపాధ్రిపతి ఆధ్వర్యంలో ఊసా శాళీ రామకృష్ణ,లక్ష్మీ మౌనిక దంపతులచే ప్రత్యేక పూజలు నిర్వహించి,శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్ఠ చేశారు. అనంతరం 2000 మందికి అన్న సమారాధన కార్యక్రమంలో నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

పులిగడ్డలో పరిసరాల పరిశుభ్రత

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని పులిగడ్డ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛ సేవా కార్యక్రమం నిర్వహించారు. గురువారం గ్రామంలోని సాయిబాబా గుడి మలుపు వద్ద చెత్తను వేసే ప్రాంతాన్ని శుభ్రం చేయడంతో పాటు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని సర్పంచ్ తెలిపారు. అనంతరం ఆ ప్రాంతంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బి అనిత, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న సర్పంచ్, ఈవో

తడి, పొడి చెత్తపై అవగాహన

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ :మచిలీపట్నం మండలం రుద్రవరం గ్రామంలో గురువారం ఉదయం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా తడి పొడి చెత్త వేరు చేసే విధానాన్ని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శానిటేషన్ సిబ్బంది ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలన్నారు. తడి పొడి చెత్త వేరువేరుగా ఇవ్వని యజమానులపై అవసరమైతే చర్యలు తీసుకునేందుకు కూడా వెనుకాడ వద్దన్నారు. ప్రజలు కూడా వేరువేరుగా చెత్తను స్వచ్ఛ రిక్షాలకు అందించాలన్నారు.ఈ సందర్భంగా పారిశుద్ధ్య సిబ్బంది సేకరించిన చెత్తను కుప్పగా పోసి తడి, పొడి చెత్తను ఎలా వేరు చేయాలో ప్రత్యక్షంగా చూపించారు. భూమిలో కలిసిపోయే కూరగాయల వ్యర్థాలు, పండ్ల తొక్కలు, కుళ్ళిన పండ్లు, ఇంట్లో మిగిలిన ఆహార పదార్థాలను ఒక బుట్టలో వేయాలని, తిరిగి వినియోగించుకునేందుకు ఉపయోగపడే కాగితాలు, అట్టలు గాజు, ప్లాస్టిక్ సీసాలు, డబ్బాలు, ఇనుప ముక్కలు మరో బుట్టలో వేయాలని తెలపాలన్నారు. తడి చెత్తను స్థానికంగా ఉండే చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల (సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్) కు తరలించి వర్మి కంపోస్ట్ తయారీ, అమ్మకాల ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు, పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూరుతుందని బాలాజీ అన్నారు.

ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-కోడూరు : ఈనెల 14న పిఠాపురం నియోజకవర్గం చిత్రాడలో జరుగుతున్న ఆవిర్భావ సభను జనసైనికులు విజయవంతం చేయాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ జనసైనికులకు పిలుపు నిచ్చారు. గురువారం కోడూరు జనసేనకార్యాలయం వద్ద మర్రే గంగయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభను మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు సమాయత్తం కావాలని కోరారు. యువనాయకులు మండలి వెంకట్రాం, నాయకులు పాల్గొన్నారు.ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈనెల 14న పిఠాపురం నియోజకవర్గంలో జరుగుతున్న జనసేన 12వ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం పిలుపునిచ్చారు. గురువారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జనసేన పార్టీ జిల్లా కమిటీ నాయకుల మీడియా సమావేశం నిర్వహించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు, నీటి సంఘాల ప్రాజెక్టు ఏరియా చైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వ రరావు పాల్గొన్నారు

చెత్త సంపద కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-పమిడిముక్కల : ప్రతిఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, గ్రామాలలో తడి, చెత్త పొడి చెత్త వేరు చేయాలని పమిడిముక్కల మండల అభివృద్ధి అధికారి డి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం పమిడిముక్కలలోని చెత్త నుంచి సంపద కేంద్రాన్ని ఆయన పరిశీంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడంకి, లంకపల్లి, కృష్ణాపురం, కపిలేశ్వరపురం గ్రామాలలో పారిశుధ్య పనులు వేగవంతం చేయాలన్నారు. వేసవికాలం దృష్ట్యా పంచాయతీల్లో తాగునీటికి ఇబ్బందిలేకుండా చూడాలన్నారు. కార్యదర్శులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

గుడివాడలో అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ చంటిబాబు

ప్రజాశక్తి - గుడివాడ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం గుడివాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్.ఐ చంటిబాబు స్థానిక ఎజికె స్కూల్ విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ రిసెప్షన్, ఉమెన్ హెల్ప్ డెస్క్, పోలీస్ స్టేషన్ రికార్డులు, పోలీస్ స్టేషన్ కమ్యూనికేషన్స్ వాటి పనితీరు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రజాశక్తి-గన్నవరం : పోలీస్ సేవలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని వీరవల్లి ఎస్సై శ్రీనివాస్ అన్నారు. గురువారం వీరవల్లి పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఏదైనా సమస్య వస్తే పోలీస్ స్టేషన్ కు వచ్చి రిపోర్టు చేయడం ఎలా అని వివరాలను పిల్లలకు అర్థమయ్యేలా చెప్పారు. విద్యార్థులు తల్లిదండ్రులు చెప్పినట్టుగా నడుచుకోవాలన్నారు. చెడు అలవాట్లు కలిగిన వారికి దూరంగా ఉండాలని, అలాంటివారి నుంచి సమస్య వస్తే ముందుగా తల్లిదండ్రులకు చెప్పాలని, ఆ తర్వాత పోలీసులను ఆశ్రయించి న్యాయం పొందాలన్నారు. సెట్ కమ్యూనికేషన్, పోలీసు సేవలు,112, 100 కాల్స్, స్టేషన్ రికార్డ్స్ గూర్చి స్కూల్ పిల్లలకు వివరించారు.

మహిళా ఉద్యోగుల క్రీడా పోటీలు

విజేతలకు 8న బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఎన్‌జిఒ రాష్ట్ర మహిళా విభాగం నిర్వహిస్తున్న క్రీడలకు పెద్ద ఎత్తున మహిళా ఉద్యోగుల నుంచి అనూహ్య స్పందన లభించిందని గతంలో ఎన్నడూ లేనివిధంగా అన్ని శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు పోటీల్లో పాల్గొని ప్రతిభను ప్రదర్శించారని ఎపి ఎన్‌జిజిఒ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కెవి శివారెడ్డి ఎ.విద్యాసాగర్ తెలిపారు. స్థానిక ఇందిరా గాంధీ స్టేడియం, దండమూడి రాజగోపాల్ ఇండోర్ స్టేడియం గాంధీ నగర్ ఎన్జీజీఒ హోంలో 4,5,6 తేదీల్లో మూడు రోజులపాటు మహిళా ఉద్యోగుల ఆటలు పోటీల నిర్వహించినట్లు తెలిపారు. మహిళా ఉద్యోగులకు మానసిక ధైర్యం, ఆహ్లాదకర జీవితం అవసరమని ఇందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన టాగ్ ఆఫ్ వార్ లెమన్ అండ్ స్పూన్ మ్యూజికల్ చైర్ అత్యాక్షరి షటిల్ బ్యాట్మింటన్ చెస్ కేరమ్స్ వ్యాసరచన పాటలు నృత్య పోటీల్లో పెద్ద ఎత్తున మహి ళలు పాల్గొన్నారని తెలిపారు. అంతర్జా తీయ మహిళా దినోత్సవం రోజైన ఈనెల 8న విజయవాడ ఎన్జీవో హోంలో జరిగే కార్యక్రమంలో విజేతలకు బహుమతి ప్రదానోత్సవం జరుగుతుందని తెలిపారు. మహిళా విభాగం నాయకురాలు నిర్మల కుమారి మాధవి రాజ్యలక్ష్మి తదితరుల ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేస్తారని మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు.

సిద్ధార్థ మహిళా కళాశాలలో మహిళలు పలు పోటీలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సిద్ధార్థ మెడికల్ కాలేజీలో మహిళలకు గురువారం ఎపి హంస ఆధ్వర్యంలో సింగింగ్, వక్తృత్వం, ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున అంటే మార్చి 8న బహుమతులు విశిష్ట అతిథులచే అందజేయబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షుడు వినుకొల్లు రామకృష్ణ సహ అధ్యక్షులు కెబిసి శేఖర్, ఆశాలత సమత, వనిత, ట్రెజరర్ సిద్ధంశెట్టి రమణ, విజయవాడ సిటీ అధ్యక్షులు జాలం సరోజినీ కార్యదర్శి బొమ్మగంటి రాంబాబు భార్గవి ముఖ్య అతిథులుగా నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగ శేషమ్మ జిల్లా ట్రెజరర్ సిద్ధంశెట్టి రమణ, నర్సింగ్ సూపర్నెంట్ విజయలక్ష్మి, ఉమెన్స్ సెక్రటరీ వెంకటరమణ, లెక్చరర్ కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించాలి: ట్రాఫిక్ ఎసిపి

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ నగరములో రహదారి భద్రత అవగాహనలో భాగంగా గురువారం సుర్యరావుపేటలోని రామచంద్రరావు రోడ్లో వున్న శ్రీధర్ కాంపిటెటివ్ కోచింగ్ సెంటర్‌లో ట్రాఫిక్ ఎసిపి ఎస్ఆర్ వంశీధర్‌గౌడ్ పాల్గొని రహదారి భద్రత నియమాలు-తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాట్లాడారు. ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు విధిగా శిరస్త్రాణం ధరించటం వల్ల వారి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని కోరారు. రోడ్డు మీద ప్రయాణించే సమయంలో ప్రతి ఒక్క పౌరుడు రోడ్డుపై ఏర్పాటు చేసిన వేగ పరిమితి, ప్రవేశము నిషిద్ధము, పార్కింగ్ నిషేధం, వాహన పార్కింగ్ ప్రదేశం, ఇతర సమాచార సూచిక బోర్డులను అనుసరించి సురక్షితంగా వాహనాలు నడపాలని తెలిపారు. కోచింగ్ సెంటర్‌కు వచ్చే విద్యార్థులు కూడా విధిగా శిరస్త్రాణం ధరించాలని, సీటు బెల్ట్ ధరించాలని, కోచింగ్ సెంటర్ నుండి వారి హాస్టల్స్, నివాస గృహాలకు వెళ్ళు నపుడు కోచింగ్ సెంటర్ పరిసర ప్రాంతాల్లో ఇతరులకు ఏ విధమైన ఆటంకం కలిగించకుండా వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ జానకిరామయ్య, శ్రీధర్ కాంపిటెటివ్ కోచింగ్ సెంటర్ యాజమాన్యం వారు పాల్గొని సహకరించారు.

అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎసిపి వంశీధర్ గౌడ్

నూతన క్రిమినల్ చట్టాలపై పోలీసులకు శిక్షణ

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని పోలీసు అధికారులు, సిబ్బందికి ఏ.ఆర్.గ్రౌండ్ లోని సిటీ ట్రైనింగ్ సెంటర్‌లో వివిధ అంశాలపై ఈ నెల ఐదవ తేదీ నుంచి ఏడవ తేదీ వరకు (మూడు రోజులు) గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. న్యూ క్రిమినల్ లా -2023 ఇంపార్టెంట్ టు ఇన్వెస్టిగేషన్ ఎఫ్.ఐ.ఆర్. టు చార్జ్ షీట్ వరకు తీసుకోవాల్సిన చర్యల గురించి ఆయా పోలీసు స్టేషన్‌లోని 65 మంది సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.ఈ సంధర్భంగా అడ్మిన్ డి.సి.పి. కెజివి సరిత మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి వివిధ కారణాల చేత సిబ్బందికి ఆర్‌సి కోర్స్‌ను నిర్వహించలేకపోయామన్నారు. ఇప్పుడు పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ప్రత్యేక చొరవతో కమిషనరేట్ పరిధిలోని పోలీసు సిబ్బంది అందరూ పోలీసు విధులలో భాగంగా ప్రతి ఒక్క అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఈ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ శిక్షణ ఇచ్చే ప్రతి అంశాన్ని పూర్తిగా తెలుసుకోవాలని ఏవైనా అనుమానాలు ఉంటే వెంటనే అధికారులను అడిగి తెలుసుకుని నివృత్తి చేసుకుని పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితులు/ ప్రజలకు మరుగైన సేవలు అందించాలని కోరారు.

శిక్షణా కార్యక్రమానికి హాజరైన సిబ్బంది

ఎన్‌టిటిపిఎస్‌లో భద్రతా వారోత్సవాలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : 54వ జాతీయ భద్రత వారోత్సవాల్లో భాగంగా డాక్టర్ నార్ల తాతారావు తాప విద్యుత్ కేంద్రం స్టేజ్- 4 సర్వీస్ బిల్డింగ్‌లో ఆన్ సైట్ ఎమర్జెన్సీపై అవగహన కార్యక్రమాన్ని పర్యవేక్షక ఇంజినీర్ చతుర్ధ దశ పి.అనురాధ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులు ప్రభావిత ప్రాంతంలోని కార్మికులకు అనేక రకాల ప్రమాదాలను సృష్టించగలవు. అత్యవసర సంఘటనకు ముందు సిద్ధం కావడం యజమానులు, కార్మికులకు అవసరమైన పరికరాలున్నాయని నిర్ధారించుకోవడం, ఎక్కడికి వెళ్లాలో ఎలా వెళ్లాలో తెలుసుకోవడంలో, అత్యవసర పరిస్థితి సంభవించినప్పుడు తమను తాము ఎలా సురక్షితంగా ఉండటం అన్నది ఆ సమయంలో కీలకపాత్ర పోషిస్తుంది. ఈ అత్యవసర సంసిద్ధత, ప్రతిస్పందన, అత్యవసర పరిస్థితులకు ఎలా సిద్ధం కావాలో శిక్షణ పొందాలి. అత్యవసర పరిస్థితి సంభవించినప్పుడు ప్రమాదాల గురించి సమాచారాన్ని తెలుసుకొన్న వెంటనే ఎలా ప్రతిస్పందించాలో తెలుసుకోవాలి. అత్యవసర పరిస్థితిపై ఎలా ప్రతి స్పందించాలి అన్న కార్యక్రమంపై కార్మికులకు శిక్షణ తప్పనిసరిగా తీసుకోవాలని పేర్కొన్నారు. క్లోరిన్, హైడ్రోజన్, అమోనియా డోజింగ్ చేసేటపుడు చాలా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్మాగారాల మేనేజర్ శేషాద్రి శేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ వై.శ్రీనివాస్, యం.సుధాకర్, జి.వి.విజయకుమార్, శేషగిరి, సంధాన కర్త ఎమ్.నాగబాబు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సేఫ్టీ ఆఫీసర్), ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి - విజయవాడ : దోమ కాటున పడి ప్రజలు అనారోగ్యం పాలు కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్యం సిబ్బంది. గురువారం మధురానగర్, ఏలూరు కాలువ పరిసర ప్రాంతాలలో దోమల నివారణకు ప్రత్యేకమైన చర్యలు చేపట్టారు. మధురా నగర్, ఏలూరు కాలువ లో డ్రోన్ తో ఎంఎల్ ఆయిల్ స్ప్రే చేశారు, సైడ్ డ్రైన్లలో ఎమెల్ ఆయిల్స్ స్ప్రే చేశారు. కల్వర్ట్‌ల వద్ద ఫాగింగ్, బ్రహ్మయ్య వీధి వద్ద ఉన్న కాలువలో టాక్టర్స్‌తో గుర్రపుడెక్కను తొలగించారు. బుడమేరు కాలువలో బోట్ల సహాయంతో మలేరియా సిబ్బంది కాలువను శుభ్రపరచారు.

పి ఫోర్ సర్వేపై ఉద్యోగులకు శిక్షణ

ప్రజాశక్తి - గంపలగూడెం : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుపేదలను ధనవంతులుగా మార్చడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని గంపలగూడెం ఎంపీడీవో పివీఎస్ నాగేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం స్థానిక మండల పరిషత్‌లో మండల వ్యాప్తంగా ఉన్న సచివాలయ ఉద్యోగులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమం పి4 సర్వే (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్ట్నర్షిప్) అనే అంశంపై జరిగిన ఈ శిక్షణలో నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల ఎనిమిదో తేదీ నుండి 18వ తేదీ లోపు సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలన్నారు. 27 అంశాలతో కూడిన ప్రశ్నావళి ఉంటుందని అందులో ప్రధానంగా వెహికల్స్, ఆస్తి వివరాలు, ప్రశ్నాపత్రం అంశాలన్నారు. ఈ సర్వే 10శాతం ధనవంతులు, 20 శాతం పేదల లిస్టు ఉద్యోగులకు ఇవ్వనున్నట్లు సమాచారం. దీనిపై వచ్చిన నివేదిక ప్రకారం ప్రభుత్వం 10శాతం ధనవంతులు 20 శాతం పేదలను ధనవంతులుగా మార్చే (ప్రైవేట్ వ్యక్తుల భాగస్వామ్యంతో) చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. సర్వే అనంతరం గ్రామసభలు నిర్వహణ ఆమోదం తదితర తతంగం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మోటివేటర్లుగా విజయకుమార్, నాగేశ్వరరావు, విస్తరణ అధికారి డి బాబురావు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

శిక్షణకు హాజరైన ఉద్యోగులు

టొయోటా నుంచి ఎంటి గ్రేడ్ లెజెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అధిక పనితీరు, సాహసోపేతమైన, స్టైలిష్ ఎస్యూవీలకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చటానికి, టొయోటా కిర్లోస్కర్ మోటర్, టొయోటా లెజెండర్ 4X4 మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ వేరియంట్‌ను అవిష్కరించినట్లు సంస్థ ప్రతినిధి కె.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. థ్రిల్ కోరుకునే డ్రైవింగ్ ప్రేమికుల కోసం రూపొందించబడిన ఈ కొత్త వేరియంట్, శక్తి, లగ్జరీ, అత్యాధునిక సాంకేతికత పరిపూర్ణ సమ్మేళనాన్ని అందిస్తుందని తెలిపారు. 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ ఖచ్చితత్వాన్ని పెంచుతుందన్నారు. టొయోటా అధునాతన 4X4 టెక్నాలజీ డ్రైవర్లకు విభిన్న ఆఫ్-రోడ్ ఎస్కేప్‌లకు ఆదర్శవంతమైన సహచరుడిగా చేస్తుందని తెలిపారు. లెజెండర్ 4X4 ఎంటి బుకింగ్ కోసం సమీప టొయోటా డీలర్‌షిప్‌ను సందర్శించవచ్చు లేదా టొయోటా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చని తెలిపారు.

కెన్‌స్టార్ నుండి బిఎల్‌డిసి మ్యాక్స్ కూలర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎయిర్ కూలర్ మార్కెట్‌లో అగ్రగామిగా ఉన్న కెన్‌స్టార్, తన విప్లవాత్మక కూలింగ్ ఉత్పాదన కెన్‌స్టార్ బీఎల్డీసీ మ్యాక్స్ కూలర్‌ను ఆవిష్కరించినట్లు సంస్థ సి ఇ ఓ సునీల్ జైన్ తెలిపారు . నగరంలోని హెూటల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఎయిర్ కూలర్‌ల శ్రేణిలో మిళితం చేయబడిన ఈ అత్యాధునిక ఆవిష్కరణ, భారతీయ గహాలకు అత్యుత్తమ సామర్థ్యం, ఎక్కువ జీవితకాలం, మెరుగైన విశ్వసనీయతను అందిస్తుంది.అని తెలిపారు."నేటి వినియోగదారుల వేగంగా అభివద్ధి చెందు తున్న ఆకాంక్షలను నెరవేర్చడమే కెన్‌స్టార్ లక్ష్యం" అని అన్నారు. "నేటి వినియోగదారులు అధిక పని తీరును మాత్రమే కాకుండా అధునాతన సౌందర్యం, సాంకేతికతను కూడా కోరుకుంటున్నారు అన్నారు. కెన్‌స్టార్ బ్యాడ్జ ఉన్నతమైన నాణ్యత, ఆకర్షణీయమైన డిజైన్, దీర్ఘకాలిక మన్నికను సూచిస్తుంది అని. మా కొత్త బీఎల్డీసీ మ్యాక్స్ శక్తివంతమైన ఎయిర్ కూలర్లు పరిశ్రమకు, మా కస్టమర్లకు ఒక పెద్ద ముందడుగు" అని అన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - మైలవరం : కృష్ణ యూనివర్సిటీఅంతర్ కళాశాలల పురుషుల బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి కళాశాలకు చెందిన విద్యార్థులు బ్రాంజ్ మెడల్ కైవసం, చేసుకున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ రవి గురువారం ఒక ప్రకటనలో నందిగామలో కెవిఆర్ కళాశాల ఆధ్వర్యంలో విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈ నెల 4, 5 తేదీల్లో నిర్వహించిన కృష్ణ యూనివర్సిటీ అంతర్ కళాశాల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు జరిగాయన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను ఫిజికల్ డైరెక్టర్ మేజర్ మన్నే స్వామి, ఉపాధ్యాయిని విద్యార్థులు అభినందించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.